ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 25TH APRIL 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE :38 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 25 ఏప్రిల్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :38 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తదుపరి డిజిపిగా సివి ఆనంద్ ?

హైదరాబాద్,ఏప్రిల్24 తెలంగాణ నూతన డీజీపీగా సీవీ ఆనంద్‌ను నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 30న ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పదవీ విరమణ చేయనున్నారు. ఆ తర్వాత సీవీ ఆనంద్ మే మొదటి వారంలో బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్ ఉన్నారు. తాజాగా జరిగిన బదిలీల్లో ఆ స్థానంలో శిఖా గోయల్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆనంద్ డిజిపిగా నియాకం ఖరారైనట్లేనని భావిస్తున్నారు.



## భారీ ఓటింగ్ బిజెపి అధికారానికి సూచిక

- టీఎంసి పూర్తి మహిళా వ్యతిరేక పార్టీ
- ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

హైదరాబాద్, ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)పశ్చిమ బెంగాల్‌లో నమోదైన భారీ పోలింగ్.. రాష్ట్రంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ జంగిల్ రాజ్ పాలనకు అంతం అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బెంగాల్‌లోని డుమ్ డుమ్‌లో శుక్రవారం జరిగిన బీజేపీ ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి టీఎంసీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో గురువారం జరిగిన తొలి దశ ఓటింగ్‌లో భారీ స్థాయిలో పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కూడా మోదీ మాట్లాడారు. తొలి

➢ మిగతా 2వ పేజిలో..

# ఆర్టీసీ సమస్యలపై ప్రభుత్వం సానుకూలం

- చర్చలు తుదిదశకు -- ప్రభుత్వం సానుకూల సంకేతాలు
- భట్టి విక్రమార్క నేతృత్వంలో సచివాలయంలో మారథాన్ చర్చలు
- 32 డిమాండ్లలో 29పై అంగీకారం -- మిగిలిన కీలక అంశాలపై తీవ్ర చర్చ
- శంకర్‌గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం, ఉద్యోగ హామీతో ప్రభుత్వ నిర్ణయం



హైదరాబాద్, ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్) తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులకు పరిష్కారం కనుగొనే దిశగా సచివాలయంలో జరిగిన చర్చలు కీలక దశకు చేరుకున్నాయి. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రుల బృందం, ఆర్టీసీ జేఏసీ నేతల మధ్య జరిగిన ఈ సమావేశం సుదీర్ఘంగా కొనసాగింది. ప్రభుత్వ ప్రతినిధులు, కార్మిక సంఘాల నేతలు ఎదురెదురుగా కూర్చుని సమస్యలపై సమగ్రంగా చర్చించడం విశేషంగా మారింది.

ఈ చర్చల్లో ఆర్టీసీ జేఏసీ నేతలు మొత్తం 32 డిమాండ్లను ప్రభుత్వ ముందుంచగా, అందులో 29 డిమాండ్లపై మంత్రుల బృందం సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. మిగిలిన మూడు కీలక అంశాలైన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు నిర్వహించడం, పీఆర్సీ మరియు డీఏ

# తెలంగాణలో మరో కొత్త పార్టీ

- నేడు పార్టీపేరును ప్రకటించనున్న కవిత
- కార్యకర్తల సమక్షంలో జెండా, ఎజెండా వెల్లడి
- తెలంగాణ ప్రజా జాగృతి అంటూ ప్రచారం



హైదరాబాద్, ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్) తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడుపోసుకుంటుంది. శనివారం కవిత కొత్త పార్టీ ప్రకటించబోతున్నారు. పార్టీ పేరు ప్రకటన విడుదల కాబోతున్నది. శనివరాం ఉదయం 10 గంటలకు.. కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతు న్నారు. జెండా, ఎజెండా విడుదల చేయబోతున్నారు. తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు కాబోతున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కామ్రేడ్ పార్టీలకు ధీటుగా పోరాటానికి సిద్ధం అవుతున్న కవిత పార్టీ ప్రకటన ఎలా ఉండబోతుంది అనేది ఉత్కంఠ రేపుతోంది. కవిత పార్టీకి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ అద్వయ కన్వెన్షన్ సెంటర్ వేదికగా బహిరంగ సభలో కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు. ఈ సభకు సుమారు 30 వేల మంది జన సమీకరణ చేస్తున్నట్లు జాగృతి శ్రేణులు తెలిపారు .మేడ్చల్ సభలోనే కవిత పార్టీ పేరు జెండా, ఎజెండాను ప్రకటించనున్నారు. కవిత పార్టీ పేరు 'తెలంగాణ ప్రజా జాగృతి', 'తెలంగాణ ప్రజా వికాస సమితి' అంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. ఈమేరకు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. గన్ పార్క్ లోని అమరవీరుల

➢ మిగతా 2వ పేజిలో..

## ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్

**బిజెపిలో చేరుతున్న రాఘవచద్దా తదితరులు**



హైదరాబాద్, ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ సభ్యుల్లో ముగ్గురు పార్టీకి గుడ్‌బై చెప్పి.. బీజేపీలో చేరబోతున్నారు. వీరిలో ప్రస్తుతం రాజ్యసభ ఆప్ డిప్యూటీ లీడర్ అశోక్ కుమార్ మిట్టల్ కూడా ఉన్నారు. ఇటీవలే రాఘవ్ చద్దాను రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి నుంచి తొలగించిన ఆప్.. ఆయన స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించింది. కానీ, ఇప్పుడు ఆయన కూడా పార్టీని వీడి బీజేపీలో చేరబోతున్నారు. ఈ విషయాన్ని ఆప్ రాజ్యసభ సభ్యుడు, ఆ పార్టీ బహిష్కృత నేత రాఘవ్ చద్దా వెల్లడించారు. శుక్రవారం రాఘవ్ చద్దా, అశోక్ కుమార్ మిట్టల్, సందీప్ పాఠక్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాము ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేసి, బీజేపీలో చేరబోతున్నట్లు

➢ మిగతా 2వ పేజిలో..

## ఆర్టీసీ కార్మికులకు రేవంత్ తీరని ద్రోహం

- రేవంత్ నిర్లక్ష్యమే శంకర్ గౌడ్‌ను బలితీసుకుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్) వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్‌ది ఆత్మహత్య కాదు.. అది ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ ఆర్టీసి కార్మికులకు చేస్తున్న తీరని ద్రోహాన్ని తట్టుకోలేకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారని అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణకు, తోటి కార్మికుల హక్కుల సాధనకు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ మండిపడ్డారు. పు÷-టటెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితోపాటు, బీఆర్ఎస్ నేతలు, ఆర్టీసీ కార్మికులు, కార్మిక సంఘాల నేతలను నర్సంపేటలో అరెస్టుచేయడం చాలా దారుణమని

➢ మిగతా 2వ పేజిలో..



## బీహార్ రాజకీయాల్లో వేడి

- ఎన్డీయేపై తేజస్వీ యాదవ్ తీవ్ర విమర్శలు
- కొత్త సీఎం సామ్రాట్ చౌదరికి అభినందనలు, కానీ హెచ్చరికలు

హైదరాబాద్, ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్) బీహార్ రాజకీయాల్లో మళ్లీ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రాష్ట్రంలోని అధికార ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా నితీశ్ కుమార్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించేలా బీజేపీ ఒత్తిడి తీసుకువచ్చిందని ఆయన ఆరోపించారు. రెండు దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని నడిపిన నాయకుడిని రాజకీయంగా ముగించారని పేర్కొన్నారు. అసెంబ్లీలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రతిపక్ష నేతగా మాట్లాడిన తేజస్వీ యాదవ్, కొత్తగా బాధ్యతలు చేపట్టిన సీఎం

➢ మిగతా 2వ పేజిలో..

## ఆర్టీసీ సమ్మెకు బలయిన శంకర్‌గౌడ్



- పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం
- చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి
- సిఎం రేవంత్ సంతాపం, మంత్రి పొన్నంల సంతాపం

హైదరాబాద్, ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అపోలో ఆస్పత్రిలో శంకర్ గౌడ్ మృతదేహానికి పోస్టుమార్టం పూర్తైంది. బంధువులకు

➢ మిగతా 2వ పేజిలో..

# ఆర్టీసీ సమ్మెకు బలయిన శంకర్‌గౌడ్

➢ మొదటి పేజి తరువాయి

శంకర్ గౌడ్ మృతదేహాన్ని అప్పగించారు. స్వస్థలానికి శంకర్ గౌడ్ మృతదేహం తరలించారు. గురువారం ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటిచుకున్న విషయం తెలిసిందే. గత రెండ్రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. ఈ సమ్మెలో భాగంగా గురువారం రాష్ట్రంలోని అనేక చోట్ల కార్మికులు నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలోనే వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సమ్మెలో పాల్గొన్న శంకర్‌గౌడ్(55) పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆయనను వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే 80 శాతం కాలినగాయాలు కావడంతో హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. అత్యక్రియలకు ప్రముఖ రాజయకీయ నాయకులు హాజరుకానున్నారు. మరోవైపు.. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ బలవన్మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ప్రార్థించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని దు:ఖసాగరంలో ముంచిందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తుందని గుర్తు చేశారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆర్టీసీ కార్మికులు ఆందోళన చెందవద్దని క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీ కార్మికులకు రేవంత్ తీరని ద్రోహం

అన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయడంతోపాటు, శంకర్ గౌడ్ కుటుంబసభ్యులు, ఆర్టీసి కార్మికుల విజ్ఞప్తిమేరకు ఆర్టీసి డిపో వద్ద నివాళులు అర్పించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ సర్కారు రాక్షసత్వం వల్ల కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అలాగే శంకర్ గౌడ్ గారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అన్నివిధాలా ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నా, కనీసం సోయి లేని సర్కారు అంతులేని నిర్లక్ష్యం వల్లే ఇవాళ ఉద్యమం నాటి దృశ్యాలు, ఆత్మబలిదానాలు చేసుకునే పరిస్థితులు చూస్తున్నామని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల వేళ సవాలక్ష హామీలిచ్చిన రేవంత్ రెడ్డి కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా ఇప్పటికీ నెరవేర్చకపోవడంతోనే ఆర్టీసీ కార్మిక లోకం ఇవాళ తీవ్ర నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతోందని కేటీఆర్ అన్నారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలను ఇకనైనా మానుకుని ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి, ఇచ్చిన హామీలను, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్లు ఆత్మహత్య ప్రయత్నాలు చేసిన సంఘటన తెలంగాణ చరిత్రలో ఓ చీకటి రోజుగా మిగిలి ఉంటుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో ఏకకాలంలో ఇన్ని బాధాకరమైన సంఘటనలు జరిగినా మానవత్వం లేని కాంగ్రెస్ సర్కారులో కనీసం చలనం లేకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఆర్టీసీ కార్మిక సోదరుల్లారా.. దయచేసి మనోధైర్యాన్ని కోల్పోకండి. మీ పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ నిరంకుశ కాంగ్రెస్ సర్కారు, ఈ అసమర్థ ముఖ్యమంత్రి మెడలు వంచి ఆర్టీసీ కార్మికుల న్యాయమైన హక్కులను సాధించే వరకూ మనమంతా కలిసి సంఘటితంగా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు.

# బీహార్ రాజకీయాల్లో వేడి

సామ్రాట్ చౌదరికి అభినందనలు తెలిపారు. అయితే అదే సమయంలో ఆయనకు పరోక్షంగా హెచ్చరికలు కూడా జారీ చేశారు. రాజకీయాల్లో జాగ్రత్తగా ముందుకు సాగాలని సూచించారు.ఎన్డీయే మిత్రపక్షమైన జేడీయూ, బీజేపీలపై తేజస్వీ విమర్శలు మరింత తీవ్రమయ్యాయి. నితీశ్ కుమార్ 2030 వరకు ఎన్డీయే నాయకుడిగా కొనసాగుతారని చెప్పిన బీజేపీ ఇప్పుడు మాట మార్చిందని ఆరోపించారు. ఈ పరిణామం ప్రజల్లో అనుమానాలు కలిగిస్తోందని అన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో ఐదు ప్రభుత్వాలు మారడం రాజకీయ అస్థిరతకు నిదర్శనమని తేజస్వీ వ్యాఖ్యానించారు. ఎన్నికైన ముఖ్యమంత్రిని, ఎంపికైన నాయకుడు తొలగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. నాయకత్వ మార్పుల వెనుక అసలు కారణాలు బయటపడాల్సి ఉందన్నారు.సామ్రాట్ చౌదరి గతంలో ఆర్జేడీలో ఉన్న విషయాన్ని గుర్తుచేసిన తేజస్వీ, లాలూ ప్రసాద్ శిష్యుడిగా ఎదిగిన ఆయన ప్రయాణంపై సంతోషం వ్యక్తం చేశారు. అయితే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లలో ఉన్న అంతర్గత రాజకీయాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పార్టీ లోపల అసూయలు ఉండొచ్చని హెచ్చరించారు. తేజస్వీ వ్యాఖ్యలపై అధికార పక్షం తీవ్రంగా స్పందించింది. సభలో వాగ్వాదం చెలరేగడంతో కొంతసేపు సమావేశం అంతరాయం ఏర్పడింది. సీఎం సామ్రాట్ చౌదరి ఈ విమర్శలను తోసిపుచ్చుతూ, తన ఎదుగుదలకు బీజేపీ, ఎన్డీయేలే కారణమని స్పష్టం చేశారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని వ్యాఖ్యానించారు.

## ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

### 4.3 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ పగటి ఉష్ణోగ్రత

కరీంనగర్,ఏప్రిల్24 ఉత్తర తెలంగా భగ్గుమంటోంది. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా 44.3 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ పగటి ఉష్ణోగ్రత శుక్రవారం పెద్దపల్లి జిల్లా అకెనపల్లిలో రికార్డయింది. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్‌లో 44.1, కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం వెదురుగట్టులో 43.8, రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లిలో 43.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాగల అయిదు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 44 డిగ్రీల స్థాయిలోనే నమోదవుతాయని, కనిష్ఠంగా రాత్రి ఉష్ణోగ్రతలు 29–30 డిగ్రీలకు పెరుగుతాయని జగిత్యాల పరిశోధనకేంద్రం శాస్త్రవేత్త బి.శ్రీలక్ష్మి తెలిపారు. గాలిలో తేమ ఉదయం 30–50 శాతం, మధ్యాహ్నం 10–15 శాతం వరకు ఉంటుందన్నారు. రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి వర్షం కురిసే అవకాశముందని చెప్పారు.

# భారీ ఓటింగ్ బిజెపి అధికారానికి సూచిక

దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైందంటే అది టీఎంసీ మహా జంగిల్ రాజ్ ప్రభుత్వానికి అంతం మొదలైనట్లే. రాష్ట్రంలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది. బీజేపీకి అండగా నిలుస్తున్న మహిళా ఓటర్లకు ధన్యవాదాలు. గురువారం నాడు బీజేపీకి లభించిన మద్దతు పార్టీ విజయ శంఖారావం పూరించినట్లే. బెంగాల్‌లో ఎక్కడ ప్రజాస్వామాన్ని తన నిరంకుశత్వంతో టీఎంసీ అంతం చేసిందో, అక్కడే, మొదటి దశలోనే ప్రజలు ప్రజాస్వామ్య దేవాలయాన్ని నిర్మించడం ప్రారంభించారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఆయుష్మాన్ భారత్ యోజన పథకాన్ని వర్తింపజేస్తాం. అర్హులైన వారికి ఐదు లక్షల వైద్యం అందిస్తాం. ప్రభుత్వం ఏర్పడ్డ తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే దీనిపై నిర్ణయం తీసుకుంటాం. టీఎంసీ మహిళా వ్యతిరేక పార్టీ. మహిళలు అభివృద్ధి చెందాలని టీఎంసీ కోరుకోవడం లేదు. మహిళల భద్రతే బీజేపీ మొదటి ప్రాధాన్యం. బెంగాల్ ఆడబిడ్డలు అత్యాచారానికి గురై న్యాయం కావాలని కోరితే.. ఆడబిడ్డలు బయటకు రాకూడదని టీఎంసీ ప్రభుత్వం చెబుతోంది. మహిళలు కలలు కనడాన్ని టీఎంసీ అంగీకరించదని వ్యాఖ్యానించారు. ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో హత్యాచారానికి గురైన బాధిత యువతి తల్లి రత్న దేవ్‌నాథ్‌ను ప్రధాని మోదీ కలిశారు. ఆమెను బీజేపీ ఈ ఎన్నికల్లో తన పార్టీ తరఫున పానిహటి నుంచి బరిలోకి దింపింది. ఈ అంశంపై మోదీ స్పందించారు. రత్న దేవ్‌నాథ్.. తన కూతురును కష్టపడి డాక్టర్ చేసింది. కానీ, టీఎంసీ ప్రభుత్వం ఆమె కూతురును తీసుకెళ్లింది. మేం ఆమె తల్లిని మా అభ్యర్థిగా నిలబెట్టాం అని మోదీ అన్నారు.

# ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్

➢ మొదటి పేజి తరువాయి

వెల్లడించారు. రాజ్యసభలో మూడింట రెండొంతుల ఆప్ సభ్యులు కలిసి బీజేపీలో చేరబోతున్నట్లు ప్రకటించారు. అంటే రాజ్యాంగం ప్రకారం ఈ ముగ్గురూ కలిసి ఆమ్ ఆద్మీ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారు. ఇలా ఒక సభలో ఒక పార్టీకి చెందిన మూడింట రెండు వంతుల మంది సభ్యులు.. అధికార లేదా వేరే ఏ పార్టీలోనైనా చేరవచ్చు. ఇలా చేరితే, పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తించదు. దీంతో ఈ ముగ్గురి రాజ్యసభ సభ్యత్వానికి ఢోకా లేకపోవచ్చు. ఇక, రాఘవ్ చద్దా, అశోక్, సందీప్.. ముగ్గురూ 2022 నుంచి ఆప్ తరఫున రాజ్యసభలో సభ్యులుగా కొనసాగుతున్నారు. తాజా మీడియా సమావేశంలో రాఘవ్ చద్దా మాట్లాడుతూ 'ఆమ్ ఆద్మీ పార్టీ కోసం 15 ఏళ్లపాటు చెమట, రక్తం చిందించాను. ఇప్పుడు ఆ పార్టీ తన సిద్ధాంతాలు, విలువలు, నైతిక అంశాల నుంచి పూర్తిగా పక్కకు తప్పుకొంది. ఆమ్ ఆద్మీ పార్టీ తన స్వార్థ ప్రయోజనాల కోసం తప్ప దేశం కోసం, జాతి ప్రయోజనాల కోసం పని చేయడం లేదు. ఇది చాలా మంది ఎప్పటినుంచో చెబుతున్నారు. ఇప్పుడు నేను కూడా అదే అనుకుంటున్నా. నేను సరైన పార్టీలో లేనని భావిస్తున్నా. సరైన వ్యక్తిని.. తప్పుడు పార్టీలో ఉన్నా. అందుకే ఈ రోజే ఆమ్ ఆద్మీ పార్టీకి దూరంగా ఉంటున్నా. ప్రజల కోసం వెళ్తున్నా' అంటూ ప్రకటించారు. తమతోపాటు స్వాతి మాలివాల్, హర్భజన్ సింగ్, రాజిందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సహ్నే కూడా త్వరలో ఆప్‌ను వీడి బీజేపీలో చేరుతారు అంటూ రాఘవ్ వెల్లడించారు. అలాగే, తాను మోదీ, అమిత్ షా నాయకత్వంలో పని చేయబోతున్నట్లు వెల్లడించారు. తాజా సమాచారం ప్రకారం.. రాఘవ్ చద్దాకు కేంద్ర కేబినెట్‌లో మంత్రిగా చోటు దక్కే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

## పేటీఎంకు ఆర్‌బిఐ షాక్

### పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్ రద్దు

ముంబై,ఏప్రిల్24 ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటీఎంకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గట్టి షాకిచ్చింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ లైసెన్స్‌ను రద్దు చేసింది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ కింద ఇకపై కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. ఇప్పటికే గత కొంతకాలంగా ఈ బ్యాంక్‌పై ఆర్బీబీ కఠిన చర్యలు తీసుకుంటూ వస్తోన్న సంగతి తెలిసిందే. కొత్త కస్టమర్లను చేర్చుకోవడం, డిపాజిట్లు స్వీకరరించడం వంటి కార్యకలాపాలపై ముందుగానే నిషేధం విధించింది. 2022లో ప్రారంభమైన ఈ నియంత్రణ చర్యలు.. 2024లో మరింత కఠినంగా మారాయి. డిపాజిటర్లు, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా బ్యాంక్ మేనేజ్‌మెంట్ వ్యవహరిస్తోందని, పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్‌ను నిబంధనలను అనుసరించడం లేదని ఆర్‌బీఐ తెలిపింది. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాంక్‌ను కొనసాగించడం వల్ల ప్రయోజనం లేదని తేల్చిన ఆర్‌బీఐ.. లైసెన్స్‌ను రద్దు చేసింది. బ్యాంకింగ్ సేవల మూసివేతపై హైకోర్టులో దరఖాస్తు చేస్తామని ఆర్‌బీఐ వెల్లడించింది. అయితే బ్యాంక్ వద్ద ఉన్న నిధులు డిపాజిటర్లకు చెల్లించడానికి సరిపోతాయని భరోసా ఇచ్చింది. మొత్తానికి డిజిటల్ ÷నాన్స్ రంగంలో ఈ పరిణామం పెద్ద షాక్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో వినియోగదారులు, పెట్టుబడిదారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## ప్రజాపాలన ప్రత్యేక కార్యక్రమాలు అమలు

10 థీమ్ లపై శాఖల వారీగా కార్యక్రమాలు

డ్రగ్స్ అడ్డుకట్టకు పిల్లలు, యువతలో చైతన్యం

హైదరాబాద్,ఏప్రిల్24: ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా 10 థీమ్ లతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో విస్తృత స్థాయిలో కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలను ఆయా కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి, థీమ్ ల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో ఇప్పటివరకు పరిశుభ్రత–ఫైళ్ల పరిష్కారం, ఆరోగ్యం, ఆరైవ్– అలైవ్ కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. ఈ నెల 26 వరకు సంక్షేమం పై కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 27 నుండి మే నెల 2 వ తేదీ వరకు పిల్లల భద్రత లో భాగంగా డ్రగ్స్ కు అడ్డుకట్ట వేయుటకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై విద్యార్థులు, యువత, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు. మే 4 నుంచి 10 వరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, రెవెన్యూ, విద్యుత్, నీటి పారుదల అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అభివృద్ధికి విద్య దిక్సూచిగా నిలుస్తుందనే సంకల్పంతో మే నెల 11 నుంచి 16 వరకు విద్య యొక్క ప్రాధాన్యత, ప్రామాణిక విద్యను అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పై విద్యార్థులు, తల్లిదండ్రులను చైతన్య వంతం చేస్తారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో యువత కీలకపాత్ర పోషిస్తుంది. అందులో భాగంగా క్రీడలకు ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతుల ను ఎలా సద్వినియోగం చేసుకోవాలో స్పష్టం చేసేందుకు మే 18 నుంచి 23 వరకు క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే మే 25 నుంచి 30 వరకు రాష్ట్రంలో ఒక కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయుటకు చేపట్టిన పథకాలపై కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణం థీమ్ పై కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# తెలంగాణలో మరో కొత్త పార్టీ

➢ మొదటి పేజి తరువాయి

స్థూపం వద్ద నివాళులతో కవిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. తెలంగాణ జాగృతి పేరుతోనే ఇప్పటికే చేరికలు ప్రారంభమయ్యాయి. బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు, పలువురు కార్యకర్తలు కవిత సమక్షంలో పార్టీలో చేరారు. జాగృతి జనం బాట కార్యక్రమంతో పార్టీకి సంబంధించిన గ్రౌండ్ వర్క్‌ను ఆమె పూర్తి చేశారు. అటు అధికార పార్టీ కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ పార్టీ నీ ,మరోవైపు బిజెపిని టార్గెట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు కవిత. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు కవిత. కవిత పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది పలకనున్నారు. ఇంటిపార్టీతో బంధం తెంచుకున్న ఆమె తెలంగాణ రాజకీయాల్లో కొత్త జెండా పాతబోతున్నారు. తనకున్న పరిచయాలు, వాక్చాతుర్యంతో ఆమె ముందుకు నడవాలని చూస్తున్నారు. ప్రధానంగా మహిళలను, ఎస్సీ, బిసి వర్గాలను అక్కున చేర్చుకోవడం ద్వారా పార్టీని బలోపేతం చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## ఆర్టీసీ సమస్యలపై ప్రభుత్వం సానుకూలం

➢ మొదటి పేజి తరువాయి

అమలు వంటి విషయాలపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ అంశాలపై తుది నిర్ణయం తీసుకునే దిశగా ఇరు పక్షాలు చర్చలు ముమ్మరం చేస్తున్నాయి.

చర్చలకు ముందు ఆర్టీసీ జేఏసీ నేతలు సీనియర్ ఐఏఎస్ అధికారులతో కూడిన కమిటీతో సమావేశమై తమ డిమాండ్లను వివరించారు. ఆ తరువాత మంత్రుల బృందంతో సమావేశమై అన్ని అంశాలపై చర్చించారు. మధ్యాహ్నం విరామం అనంతరం కూడా చర్చలు కొనసాగడం ఈ అంశం ప్రాధాన్యతను తెలియజేస్తోంది.

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ మృతి తీవ్ర విషాదకరమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కార్మికులు ఆత్మహత్యల వంటి నిర్ణయాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. చర్చల ద్వారానే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రభుత్వం ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుందని తెలిపారు. ఆర్టీసీ రాష్ట్రంలో అతిపెద్ద ప్రజా రంగ సంస్థగా ఉండటంతో దాన్ని బలోపేతం చేయడం అందరి బాధ్యత అని ఆయన అన్నారు.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల సమస్యలపై చిత్తశుద్ధితో స్పందిస్తోందని స్పష్టం చేశారు. కార్మికులు ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనలను వ్యక్తం చేయాలని, ఆవేశపూరిత చర్యలకు పాల్పడకూడదని విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యలు పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేస్తున్నాయని ఆయన హెచ్చరించారు.శంకర్‌గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి ప్రకటించారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, రూ.10 లక్షల ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇల్లు కల్పిస్తామని తెలిపారు. అంతేకాకుండా ఆర్టీసీ జేఏసీ నేతలు కూడా కార్మికుల నుంచి విరాళాలు సేకరించి కుటుంబానికి అదనపు ఆర్థిక సహాయం అందించనున్నట్లు వెల్లడించారు. ప్రతి ఉద్యోగి నుంచి రూ.200 నుంచి రూ.300 వరకు సేకరించి లక్షల రూపాయల సాయం అందించేలా చర్యలు చేపడుతున్నారు.ఈ సమావేశానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక సీఎస్ వికాస్‌రాజ్ తదితరులు హాజరయ్యారు. చర్చలు సానుకూల వాతావరణంలో సాగుతున్న నేపథ్యంలో త్వరలోనే తుది నిర్ణయాలు వెలువడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.ప్రస్తుతం ఆర్టీసీ సమ్మె రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం చూపుతున్న నేపథ్యంలో ఈ చర్చలు అత్యంత కీలకంగా మారాయి. ప్రభుత్వం–కార్మిక సంఘాల మధ్య అవగాహన ఏర్పడితే సమ్మెకు ముగింపు పలికే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్

### ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా తరుణ్ జోషి ఏడుగురు ఐపిఎస్‌ల బదిలీలు

హైదరాబాద్,ఏప్రిల్24 రాష్ట్రంలో ఏడుగురు సీనియర్ ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీఎస్ రామకృష్ణా రావు ఉత్తర్వులు జారీ చేశారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్ నియమితులయ్యారు. విజిలెన్స్ డీజీగా డీఎస్ చౌహాన్ బదిలీ అయ్యారు. మల్టిజోన్ 2 ఐజీగా షానవాజ్ ఖాసిం నియిమితులయ్యారు. ఆయన పోలీసు పర్సనల్ ఐజీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా తరుణ్ జోషి నియమితులయ్యారు.డ్రగ్స్ కంట్రోల్ డీజీగా అవినాష్ మొహంతిని నియమిస్తూ, ఆయనకు ఏసీబీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే మల్కాజిగిరి పోలీసు కమిషనర్‌గా బి.సుమతి, ఐజీ కార్తికేయకు ఎస్ఐబీ ఐజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

## ఆపరేషన్ లోటస్‌ను మళ్లీ మొదలు

### ఎంపిలను బిజెపిలో చేర్చుకోవడంపై ఆప్ విమర్శలు

న్యూఢిల్లీ,ఏప్రిల్24 కమలం పార్టీ ఆపరేషన్ లోటస్‌ను మళ్లీ మొదలుపెట్టిందని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా ఆ పార్టీకి రాజీనామా చేసి, భాజపాలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ విషయంపై దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ స్పందించారు. భాజపా తన చర్యలతో మరోసారి పంజాబీలను గట్టి దెబ్బ కొట్టిందని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. కమలం పార్టీ ఆపరేషన్ లోటస్‌ను మళ్లీ మొదలుపెట్టిందని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ అన్నారు. తమ ఏడుగురు ఎంపీలను ప్రలోభపెట్టడానికి భాజపా ఈడీ, సీబీఐలను వాడుకుందని ఆరోపించారు. ఈ రోజు ఏడుగురు ఆప్ ఎంపీలు భాజపాలో చేరారు. తమను మోసం చేసిన వారిని ప్రజలు ఎప్పటికీ క్షమించరు. రాఘవ్ చద్దాను పార్టీ ఎమ్మెల్యే, ఎంపీని చేసింది. పంజాబ్ ప్రజలు సందీప్ పాఠక్‌ను ప్రేమతో రాజ్యసభకు పంపారు. రాజేంద్ర గుప్తా, విక్రమ్ సాహ్నీ, అశోక్ మిట్టల్, స్వాతి మాలీవాల్.. వీరందరికీ పార్టీ, పంజాబ్ ప్రజలు దిగువస్థాయి నుంచి ఉన్నత స్థానాలకు చేరుకొనే అవకాశం కల్పించారు.

## బాలికపై లైంటికదాడి కేసు

భీమవరం డిఎస్పీపై హైకోర్టు ఆగ్రహం

అమరావతి,ఏప్రిల్24 భీమవరం డీఎస్పీపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భీమవరానికి చెందిన ఓ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో ఫిర్యాదును వెనక్కు తీసుకోవాలని పోలీసులు బెదిరిస్తున్నారని న్యాయస్థానాన్ని బాలిక తల్లి ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ కేసును ఉపసంహరించుకోవాలని బాధితురాలిని పోలీసులు బెదిరించడం ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. బాలికకు అండగా ఉండాల్సిన పోలీసులే ఇలా చేస్తే ఎలా? అని న్యాయస్థానం మందలించింది. 'ఫిర్యాదు వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని చెప్పడానికి సిగ్గుగా అనిపించడం లేదా' అని డీఎస్పీని హైకోర్టు ప్రశ్నించింది. రాజకీయ కారణాలు ఉన్నాయని మీరు ఎలా చెబుతారు. దేవుడు మీకేమైనా దివ్య దృష్టి ఇచ్చాడా? అని నిలదీసింది. రాజకీయ కారణాలా లేక ఇతర కారణాలా అనేది సంబంధిత కోర్టు తేలుస్తుందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. రాజకీయ ఒత్తిళ్లు

తట్టుకోలేకుంటే రాజీనామా చేసి వెళ్లిపోవాలని డీఎస్పీపై కోర్టు మండిపడింది. డీఎస్పీ వివరణ సంతృప్తికరంగా లేదని కేసు రికార్డులతో తమ ముందు హాజరు కావాలని జిల్లా ఎస్పీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**•మరణించిన ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి**

**•మాజీ మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 24 ఏప్రిల్ /అక్షరం న్యూస్ :

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తగూడెం ఆర్టీసీ డిపో ఎదుట ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ నిరసనలో సీతాలక్ష్మి మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి సమ్మె నోటీసులు ఇస్తే స్పందించలేదన్నారు. తద్వారా వారు సమ్మె ప్రారంభించగా నర్సంపేట ఆర్టీసీ డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. సమ్మె నోటీసులతో ప్రభుత్వం స్పందించి ఉంటే ఓ నిండు ప్రాణం పోయేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి వారి సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే హక్కుల సాధన కోసం అమరుడైన శంకర్ గౌడ్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# ఆర్టీసీ కార్మికుడి ఆత్మహత్య ప్రభుత్వ హత్యే

- **రేవంత్ రెడ్డి ఏడవ హామీ ఏమైంది**
- **ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే కుట్ర చేస్తున్న ప్రభుత్వం**
- **జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/24 ఏప్రిల్/ అక్షరం న్యూస్ : ఆర్టీసీ కార్మికుల సమ్మె ఒక సామాన్య నిరసన నుంచి భావోద్వేగ స్థాయికి చేరి,ప్రాణనష్టం దాకా వెళ్లడం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోందని,ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యగా పరిగణించాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.తమ డిమాండ్లను పరిష్కరించాలని దాదాపు 41 రోజుల క్రితం కార్మిక సంఘాలు ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాయని ఆయన గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడ వల్లే శంకర్ గౌడ్ ఆత్మహత్యకు ఒడిగట్టాడని,రేవంత్ రెడ్డి ఎన్నికల్లో గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలు కాకుండా ఏడవ హామీ ప్రజాస్వామ్యం అని ఎవరైనా నిరాసన తెలిపే స్వేచ్ఛ ఇస్తున్నామని ప్రకటించి అందుకు విరుద్ధంగా నేడు సమ్మెను అణచివేసే కుట్రలు చేస్తున్నాడని విమర్శించాడు.ఆర్టీసీ కార్మికులు చేపట్టే ప్రతీ నిరసన కార్యక్రమం వెనక జై భీమ్ రావ్ భారత్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటారని స్పష్టం చేశారు.కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకునేందుకు చట్టబద్ధమైన పోరాట పందాలు కొనసాగిద్దామని ఎవరూ క్షణికావేశానికి గురై ఆత్మహత్యయత్నాలకు పాల్పడ వద్దని విజ్ఞప్తి చేశారు.మృతి చెందిన శంకర్ గౌడ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఐదు కోట్ల ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆకుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇంకా మొండి ధోరణితో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించకుండా కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లిజిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,జిల్లా కార్యదర్శి చెనిగరపు నిరంజన్ కుమార్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,శంకర్‌లి తదితరులు పాల్గొన్నారు

# ఎన్సీసీ అధికారి గుగులోతు రవికి సెకండ్ ఆఫీసర్‌గా ప్రమోషన్



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని జెడ్‌పిహెచ్ఎస్ పోత్కపల్లి పాఠశాలకు చెందిన ఎన్సీసీ అధికారి గుగులోతు రవి ఎన్‌సీసీ 9(టి) బెటాలియన్, కరీంనగర్‌లో సెకండ్ ఆఫీసర్‌గా ప్రమోషన్ పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ఏ.కే. జయంత ర్యాంక్‌ను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య హర్షం వ్యక్తం చేస్తూ, "గుగులోతు రవి ఈ విజయంతో మా పాఠశాలకు గౌరవం మరింత పెరిగింది. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం" అని అభినందించారు.అలాగే ఉపాధ్యాయులు వై. శ్రీనివాస్ సహా ఇతర బృంద సభ్యులు కూడా రవి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సహచరులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# ఆరోగ్యవంతులైన పౌరులే దేశానికి అసలైన సంపద






- **జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యాచందన**
- **జిల్లాలో ఘనంగా పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /24 ఏప్రిల్/ అక్షరం న్యూస్

సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ నందు గల మీటింగ్ హాల్లో జిల్లా మహిళా , శిశు , దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి జె.స్వర్ణలతలి లెనీనా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమము, అంగన్వాడీ కేంద్రాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే, అక్షరభ్యాసం, అన్నప్రసనా, గర్భిణీలకు శ్రీమంతాలు, జిల్లా స్థాయిలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అత్యున్నత ప్రతిభ కనబరిచిన జిల్లా స్థాయి సిడిపివోలకు, సూపర్వైజర్లకు, పోషణ అభియాన్ సిబ్బందికి, అంగనవాడి టీచర్లకు మేమేంటో,ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ విద్యచందన మాట్లాడుతూ ఆరోగ్యవంతులైనా పౌరులే దేశానికి అసలైన సంపద అని మనం తీసుకునే ప్రతి ముద్ద మన ఆరోగ్యానికి పెట్టుబడి కావాలన్నారు. ఈ పోషణ పక్వాడా స్ఫూర్తిని ఈ 15 రోజులే కాకుండా, ఏడాది పొడవునా కొనసాగించే విధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ రూపొందించి అంగన్వాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని కోరారు. 2026 పూర్తి అయ్యే నాటికి మన జిల్లా పోషకాహార లోప రహిత జిల్లాగా నిర్మించుకోవాలనే లక్ష్యంగా పెట్టుకొని క్షేత్రస్థాయిలో సిబ్బంది పని చేయాలని, కేవలం ఆహారం తినడం వేరు, శరీరానికి కావలసిన విటమిన్లు, ఖనిజాలు అందేలా 'పోషక విలువలు' ఉన్న ఆహారం తీసుకోవడం వేరు అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి జె.స్వర్ణలత లేనినా మాట్లాడుతూ పోషణ పక్వాడ 2026 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 2061 అంగనవాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులతో పాటు ప్రజలలో కూడా పౌష్టికాహార విలువల పై అవగాహన పెంపొందించామని తెలిపారు. ఒక బిడ్డ ఆరోగ్యం తల్లి గర్భంలో ఉన్నప్పటిలి లినుండే మొదలవుతుందని, గర్భిణీ స్త్రీలు ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లతో పాటు, ఆకుకూరలు, పాలు, గుడ్లు వంటి బలమైన ఆహారం తీసుకోవాలన్నారు. పుట్టిన బిడ్డకు మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వల్ల ఆ బిడ్డకు జీవితాంతం అవసరమైన రోగనిరోధక శక్తి లభిస్తుంది అన్నారు, జిల్లాలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాలలో కాలానుగుణంగా సామూహిక వేడుకలైన అన్నప్రాసన, అక్షరాభ్యాసం, శ్రీమంతాలు నిర్వహించినట్లయితే పౌష్టికాహార విలువలపై ఆరు సంవత్సరాల లోపు పిల్లల ఎదుగుదలపై మరింత అవగాహన కల్పించినట్లయితే ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యులవుతారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా అంగనవాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యాభ్యసించిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడంతోపాటు, అన్న ప్రాసన , అక్షరాభ్యాసం , శ్రీమంతాలు ,పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అత్యున్నత ప్రతిభ కనబరిచిన వారికి మెమెంటోలు , సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయలక్ష్మి, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీలత, వైద్య విద్య శాఖ అధికారులు సతీష్, డాక్టర్ రాకేష్, జిల్లాలోని సిడిపివోలు, సూపర్వైజర్లు, అంగనవాడి టీచర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, జిల్లా మహిళా సాధికారిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ కార్మికుల సమస్యలను బేషరతుగా వెంటనే పరిష్కరించాలి మాజీ మంత్రి వనమా డిమాండ్

- **కార్మికుల సమ్మెకు మద్దతుగా తెలంగాణలో 60 లక్షల మంది గులాబీ శ్రేణులు ఆందోళనకు సిద్ధంగా ఉన్నారు - వనమా**
- **ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ ది ప్రభుత్వ హత్య - వనమా**
- **ఆర్టీసీ కార్మికుల సమస్యలపై పరిష్కారం కొరకు వనమా ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులతో కలిసిస్థానిక కొత్త గూడెం ఆర్టీసీ డిపో గేటు ముందు పెద్ద ఎత్తున ఆందోళన..**
- **మాజీ మంత్రి వనమా మరియు వనమా రాఘవ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలతో కలిసి భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/24 ఏప్రిల్ /అక్షరం న్యూస్:

మాజీ మంత్రి శ్రీ వనమా వెంకటేశ్వరరావు ఆర్టీసీ కార్మికుల న్యాయమైన కోరికలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని లేనియెడల టిఆర్ఎస్ పార్టీ తరఫున కొత్తగూడెం నియోజకవర్గంలో ఆందోళన ఉధృతం చేస్తామని మాజీ మంత్రి శ్రీ వరమా వెంకటేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి,మాజీ రైతు సమన్వయ అధ్యక్షులు కిలారు నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి, చుంచు పల్లి, సుజాతనగర్, పాల్వంచ మండల అధ్యక్షులు కొట్టు వెంకటేశ్వరరావు, లావుడ్య సత్యనారాయణ, ముత్యాల రాజేష్, మల్లెల శ్రీరామ్ మూర్తి, బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సంకు బాపన అనుదీప్, మాజీ ఎంపీపీ బదావత్ శాంతి, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా, బిఆర్ఎస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, కార్పొరేటర్లు భూక్య రాంబాబు, సింధు తపస్వి, గుణచరణ్, మాజీ కౌన్సిలర్స్ రుక్మాంధర్ బండారి, వేముల ప్రసాద్, అంబుల వేణు, పల్లపు రాజు బిఆర్ఎస్ నాయకులు కనగల బాలకృష్ణ,మల్లెల రవిచంద్ర, ముత్యాల ప్రవీణ్, మిరియాల అలివేలు, ఆనంద్, శంకర్, పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, హమీద్, నరేందర్, మోతి, పెయింటర్ రాజేష్, తమ్మిశెట్టి అశోక్, రమాకాంత్, నవతన్ సురేందర్, ఎండి గౌస్, ఖాజా, మునీర్, మనోజ్ కుమార్,షరీఫ్, పెద్ద మల్ల నరేందర్, చింతలపూడి జగన్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీకాంత్, ఇర్ఫాన్, బత్తుల శ్రీనివాస్, ఎస్డి హైమద్, బొందుగుల శ్రీధర్, కాపు జనిత్, పాష, ఖాజా, పిల్లి కుమార్, మేకల నాగబాబు, ఎస్ కే జానీ, కాళీ, దూడల బుచ్చయ్య, తాండ్ర శీను, మాదాసు పద్మ, డి కొండ సునీత, మట్ట అనూష, లచ్చిరాం, యాదయ్య, ఖదీర్, ఈ మంది గణేష్, గడ్డం చిన్న వెంకటేశ్వర్లు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళా నాయకురాలు, అధిక సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రాణాలు కాదు పరిష్కారం కావాలి ఆర్టీసీ కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నం బాధాకరం

- **ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే తెలంగాణ ప్రభుత్వం స్పందించాలి,**
- **సమ్మకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం ఎఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యా**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /24 ఏప్రిల్ /అక్షరం న్యూస్:

సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడటం అత్యంత బాధాకరం అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం కొత్తగూడెం బస్టాండ్ ఎదుట రెండోవరోజు చేస్తున్న శాంతియుత ధర్నాలో ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన కోరికలు నెరవేర్చాలని గత రెండు రోజులుగా డిపో ఎదుట నిలబడి శాంతియుతంగా పోరాటం చేస్తున్నారు వీరి పోరాటానికి మద్దతుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి సమ్మెలో పాల్గొన్నారు, సమ్మె చేస్తున్నటువంటి ఆర్టీసీ కార్మికులు మనోవేదనకు గురై మనస్తాపం చెందుతున్నారు కాబట్టి ప్రభుత్వం ఆలోచించి త్వరితగతిన వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు, తెలంగాణలో గొప్ప పోరాటాలు చూసాము తెలంగాణ సాయుధ పోరాటం ఒకటి పోరాటాలతో తెలంగాణ సాధించుకున్నది తిరిగి సమస్యలతో ఆత్మబలిదానాల కోసం కాదు అని పేర్కొన్నారు. కార్మిక సోదరులారా దయచేసి ఏ ఒక్కరు ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి 12 ఏరియాలో ఆర్టీసీ కార్మికులకు నిలుస్తామని, ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు,లేని పక్షంలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్,సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి,నాయకులు కత్తెర్ల రాములు,గాంధీ, మండల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట వద్ద రైతుల ధర్నా ఘటనపై స్పందించిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్

- ధాన్యం శుభ్రపరిచి తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 24 ఏప్రిల్ / అక్షరం న్యూస్ జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైనదని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సుమారు 15 లారీల ధాన్యం రావడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఈ రోజు ఎర్రగుంట వద్ద జాతీయ రహదారిపై రైతులు ధర్నా నిర్వహించిన ఘటనపై ఆయన స్పందించారు. పౌరసరఫరాల శాఖ అధికారుల పరిశీలనలో ధాన్యంలో తేమ శాతం (మాయిశ్చర్) అనుకూలంగా ఉన్నప్పటికీ, ధాన్యం పరిశుభ్రత లోపించడం గమనించినట్లు తెలిపారు. గుంపెనలు మరియు మలినాలు కలిసివుండటం వల్ల నాణ్యత ప్రమాణాలకు సరిపోకపోవడంతో కొనుగోలులో ఇబ్బందులు తలెత్తినట్లు వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులను ప్రశ్నించగా కూడా ధాన్యం శుభ్రపరిచే ప్రక్రియ సరిగా జరగలేదని వెల్లడించినట్లు చెప్పారు. వెంటనే ప్యాడీ క్లీనర్లను వినియోగించి ధాన్యాన్ని శుభ్రపరిచిన తరువాత కొంతవరకు మెరుగైన ఫలితాలు వచ్చినట్లు తెలిపారు. అయినప్పటికీ, కొంతమంది రైతులు శుభ్రపరచకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారి ధర్నాకు దారితీసిందన్నారు. ఈ విషయంపై తక్షణమే పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత మేనేజర్లు రైతులతో చర్చించి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. రేపటి నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని పరిశుభ్రపరిచి మాత్రమే కొనుగోలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు ఇప్పటికే మార్గదర్శకాలు అందించినట్లు వెల్లడించారు. రైతులు ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ తమ ధాన్యాన్ని పూర్తిగా శుభ్రపరిచి తీసుకురావాలని, కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు రైతులు సహకరించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.

# వేసవిలో త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

- రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో పూర్తి సదుపాయాలు కల్పించాలి
- 99 రోజుల కార్యాచరణలో భాగంగా 'సే నో టు డ్రగ్స్' కార్యక్రమాలు విజయవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /24 ఏప్రిల్ / అక్షరం న్యూస్:

జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు, త్రాగునీటి సమస్యలపై వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖ, పంచాయతీ రాజ్ ు గ్రామీణ అభివృద్ధి తదితర సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్టతో కలిసి శుక్రవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు వివరాలు, కొనుగోలు ప్రక్రియలో తలెత్తుతున్న సమస్యలపై అధికారుల నుండి వివరణ తీసుకున్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, షెడ్లు, తూకం యంత్రాలు, రవాణా సదుపాయాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి కొనుగోలు ప్రక్రియలో ఆటంకాలు రాకుండా చూడాలని సూచించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా నీటి సరఫరాలో అంతరాయం కలిగితే తక్షణమే పరిష్కారం చూపడం లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నిరంతరంగా తాగునీరు అందేలా చూడాలని సూచించారు. టేకులపల్లి ప్రాంతంలో త్రాగునీటి సమస్య తమ దృష్టికి వచ్చిందని, వెంటనే సమస్యను పరిష్కరించి సరఫరా పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కింద సోమవారం నుండి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చైల్డ్ సేఫ్టీ, ప్రొటెక్షన్, "సే నో టు డ్రగ్స్" కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై గ్రామ, వార్డు స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నిరంతర పర్యవేక్షణ చేయాలని, యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడేందుకు మరియు మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులు, గర్భిణీలు, చిన్నారుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం, సీజనల్ వ్యాధుల నివారణకు ఫాగింగ్, పరిసరాల పరిశుభ్రత పనులు చేపట్టడం, పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, పంచాయతీ అధికారి సుధీర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే: విజయ్ పాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్/ఏప్రిల్ 24/అక్షరం న్యూస్ :నారాయణఖేడ్ పట్ట ణంలోని ఆర్‌టీసీ డిపో వద్ద ఆర్‌టీసీ కార్మిక సోదర సోదరీమణులు చేపడుతున్న నిరస న కార్యక్రమానికి భాజపా పార్టీ తరఫున సంఘీభావం తెలియజేస్తున్నామని మాజీ శాసనసభ్యులువిజయపాల్ రెడ్డి తెలిపారు తెలంగాణసాధన ఉద్యమంలో ఆర్‌టీసీ కా ర్మికుల పాత్ర ఎంతో గొప్పదని ఈ సందర్భం గా గుర్తు చేశారు. గతంలో చంద్రశేఖర్ రా వు ప్రభుత్వం అయినా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అయినాఆర్‌టీసీ కార్మికుల సమ స్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడంలో విఫలమయ్యాయనిఆయనవిమర్శించారు. ఆర్‌టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల ను ప్రభుత్వంవెంటనే పరిష్కరించాలని డి మాండ్ చేశారు.

## విద్యుత్ ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే భరోసా



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్: కల్హేర్ / ఏప్రిల్24/అక్షరం న్యూస్:కల్హేర్ మండల పరిధిలోని బీబీపేట్ గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకున్న విద్యుత్ ప్రమాద బాధితులను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆయన సతీమ ణి పట్లోళ్ల అనుపమరెడ్డి తో కలిసి పరామ ర్శించారు. గ్రామానికి చెందిన కాంద్రపల్లి సాయిలు సుశీల దంపతుల నివాసం షార్ట్ సర్క్యూట్ కారణంగాదగ్ధమైందన్నవిషయం తెలుసుకున్నఎమ్మెల్యే తక్షణమే స్పందించి బాధితులకు అండగా నిలిచారు. ప్రమాదం లో సర్వం కోల్పోయిన కుటుంబానికి ఎమ్మె ల్యే తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ పోషణకు ఇబ్బంది కలగ కుండా బియ్యం, పప్పులు వంటి నిత్యావ సర సరుకులను స్వయంగా అందజేసి మా నవత్వాన్ని చాటుకున్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున కూడా పూర్తి స్థాయిలో సహాయం అందేలా కృషి చేస్తానని, ఎవరూ అధైర్యపడవద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రమాదవశాత్తు ఇల్లు కాలి పోయి రోడ్డున పడ్డ పేద కుటుంబాలను ఆ దుకోవడం మన అందరి బాధ్యత అని. బాధిత కుటుంబానికి అండగా ఉంటాం." అని ఎమ్మెల్యే బరోసా కల్పించారు. ఈ కార్య క్రమంలో గుండు స్వప్న మోహన్ మాజీ జ డ్పీటీసీ,సాయిలు గ్రామ సర్పంచ్, గ్రామ పె ద్దలు,స్థానిక నాయకులు,కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలపై ఉక్కుపాదం రైతులకు నాణ్యమైన విత్తనాలే లక్ష్యం చైర్మన్ అన్వేష్ రెడ్డి



మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఏప్రిల్ 24 /అక్షరం న్యూస్–

రాష్ట్రంలో కల్తీ విత్తనాలను అరికట్టి, రైతులకు నమ్మకమైన, అధిక దిగుబడినిచ్చే విత్తనాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మంచిర్యాల కలెక్టరేట్‌లో మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల వ్యవసాయ అధికారులు, డీలర్లు మరియు మహిళా సంఘాల ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పత్తి సాగు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాల్లో నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సన్న, దొడ్డు రకం విత్తనాలతో పాటు పచ్చిరొట్ట ఎరువుల కొరత లేదని భరోసా ఇచ్చారు. వరికి ప్రత్యామ్నాయంగా కంది, మినుము, శనగ వంటి వాణిజ్య పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని సూచించారు. త్వరలో రాబోయే నూతన విత్తన చట్టం రైతులు మరియు డీలర్ల ప్రయోజనాలను కాపాడుతుందని వివరించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. రైతులు పంట మార్పిడి చేపట్టేలా వ్యవసాయ శాఖ అవగాహన కల్పించాలన్నారు. సేంద్రీయ పద్ధతులను అవలంబిస్తూ కూరగాయలు, పండ్ల సాగుపై దృష్టి సారించాలని కోరారు. విత్తన సరఫరాలో మహిళా సంఘాలు భాగస్వాములు కావడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాల వ్యవసాయ అధికారులు, ఏడీఏలు, ఎంఏఓలు మరియు ఎఫ్‌పీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మన జనగణన - మన అభివృద్ధి" అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించి జిల్లా కలెక్టర్ అంకిత్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /24 ఏప్రిల్/ అక్షరం న్యూస్: "మన జనగణన – మన అభివృద్ధి" కార్యక్రమానికి సంబంధించి రూపొందించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన ద్వారా సేకరించే వివరాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల అభివృద్ధి వంటి రంగాల్లో సరైన ప్రణాళికలు రూపొందించడానికి ఖచ్చితమైన సమాచారం అవసరమని చెప్పారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించబడే సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల జిల్లా అధికారులు తమ పరిధిలోని జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో ఉన్న ఉద్యోగులు సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో పాల్గొనేలా సమగ్ర చర్యలు తీసుకోవాలని అన్నారు .పంచాయతీ శాఖ, మున్సిపల్ శాఖ, డిఆర్డిఓ, వ్యవసాయ శాఖ, వైద్యశాఖ, పంచాయతీరాజ్ తదితర అన్ని శాఖలు తమ పరిధిలోని ప్రతి ఉద్యోగి ఈ ప్రక్రియలో భాగస్వామ్యులు అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఉద్యోగి తన కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవడం ద్వారా సమగ్ర గణాంకాల సేకరణకు తోడ్పడాలని సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని ఖచ్చితమైన వివరాలు అందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి పి ఓ సంజీవ రావు,సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## యువత గెలుపు స్ఫూర్తితో ముందుకు సాగాలి

- బీసీ జేఏసీ జిల్లా చైర్ పర్సన్ దాసరి ఉష.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి రూరల్/ ఏప్రిల్ 24/ అక్షరం న్యూస్ –:

యువత వ్యసనాలకు దూరంగా ఉండి,క్రీడల ద్వారా శారీరక దారుఢ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని బీసీ జేఏసీ చైర్ పర్సన్ శ్రీమతి దాసరి ఉష పిలుపునిచ్చారు. గత పది రోజులుగా పెద్దపల్లి నియోజకవర్గవ్యాప్తంగా ఆమె ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జ్యోతిబా ఫూలే –అంబేద్కర్ జై యుగం. క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా,శుక్రవారం ఎలిగేడు మండల కేంద్రంలో మ్యాచ్ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన దాసరి ఉష టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించిన అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి దాసరి ఉష మాట్లాడుతూ మహనీయులైన జ్యోతిబా ఫూలే,అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో యువత అట్టడుగు స్థాయి నుండి ఎదగాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామన్నారు. గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తితో పాలుపంచుకోవడం ముఖ్యమని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామీణ క్రీడాకారుడిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఎలిగేడు టీం విజేతగా నిలవగా,శివపల్లి టీం రన్నరప్‌గా నిలిచింది. విజేతలకు రూ. 10వేల నగదు మరియు షీల్డ్‌ను,రన్నరప్‌కు రూ. 5వేలు మరియు షీల్డ్‌ను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఉప సర్పంచ్ ముంజం నరేష్, నర్సాపూర్ సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి రాంరెడ్డి, అసెంబ్లీ కోఆర్డినేటర్లు అబ్దుల్ మాలిక్,బొల్లం భూమేష్, మొలుమూరి శేఖర్, ఆర్గనైజర్లు బి. వినోద్, ఎ. రమేష్, జి. అక్షయ్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు

## పేద కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 24/ అక్షరం న్యూస్ –:

ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నస్పూర్ సీతారాం పల్లిలో నివసిస్తున్న నిరుపేద కట్టికల పర్వతాలు –– పోచమ్మ దంపతుల కుటుంబానికి నిత్యవసర వస్తువుల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ మాట్లాడుతూ కట్టికల పర్వతాలు –– పోచమ్మ దంపతులు వృద్ధులు కావడంతో, వారి ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉండటంతో స్పందించిన సొసైటీ ఆ కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేసామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తన్నీరు మావిన కి, తన్నీరు మధుకర్ కి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సాగర్, సుద్దాల అరుణ్ దేవ్, మావరపు సాయి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంతోనే రైతు సంక్షేమం



•గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మోసపోయి గోసపడ్డ రైతులు..
•సన్న రకం పండించిన రైతుకు గతేడాది 88 కోట్ల బోనస్..
•ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు.

పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 24/ అక్షరం న్యూస్ –:
ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఎన్నో సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి మరియు మండలంలోని తుర్కల మద్దుకుంట, నిట్టూరు, నిమ్మనపల్లి, పెద్దకలవల, పెద్దబొంకూరు, కొత్తపల్లి, మూలసాల, బోజన్నపేట, మారేడుగొండ మరియు గుర్రంపల్లి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. అనంతరం పెద్దకలువల గ్రామంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ. రైతాంగానికి అన్ని విధాల అండగా ఉండేందుకు ప్రభుత్వం అనేక పథకాలను చేపట్టి అమలు చేస్తుందన్నారు. సన్న రకం వరి ధాన్యం పండించిన రైతుకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించిన ఘనత తమ ప్రభుత్వాన్ని దేని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ రైతన్నలకు రూ.88 కోట్ల బోనస్ అందించామని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు చెప్పిన ప్రకారం పంట మార్పిడి విధానాన్ని పాటించిన రైతులకు ఈసారి మోతాదును మించి అధికమైన వరి ధాన్యం, మొక్కజొన్న దిగుబడులు అందుతున్నాయని వివరించారు. రైతులు పప్పు దినుసులు, ఆయిల్ ఫామ్ సాగు వైపు దృష్టి సారించాలని కోరారు. గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులు మోసపోయి గోస పడ్డారని పేర్కొన్నారు. రుణ మాఫీ చేస్తామని రైతులను నమ్మించి బ్యాంకుల్లో డిఫాల్టర్లుగా చేసిన ఘనత టిఆర్ఎస్ పాలకులదే అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుందామని వస్తే కోతల పేరిట బిఆర్ఎస్ నేతలు కోట్లాది రూపాయల రైతుల శ్రమను దోచుకున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ నేతల అధికారం పోయిందన్న అక్కసుతో మాజీ సీఎం కేసీఆర్ సహా ఆ పార్టీ నాయకులు మరియు వారి అనుచర గణం అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో జరిగిన లోటుపాట్లను కప్పిపుచ్చేందుకు టిఆర్ఎస్ నాయకులు పడరాని పాట్లు పడుతున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలు అక్రమాలపై సిబిఐ విచారణకు అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులను కాపాడేందుకు విచారణ విషయంలో కాలయాపన చేస్తుందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పాలకులు టిఆర్ఎస్ నేతల తప్పిదాలను కాపాడుతున్నారని, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారన్నారు. మహిళా బిల్లు ముసుగులో నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ఆమోదింప చేసుకునేందుకు ప్రధాని నరేంద్ర మోడీ చేసిన కుయుక్తులు సాగలేదన్నారు. విద్యావంతులైన నిరుద్యోగ యువతకు సైతం ఉద్యోగుల కల్పనలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పుతో బిఆర్ఎస్ నాయకులు జబ్బలు చేర్చుకుంటున్నారని కోర్టు తీర్పులో కమిటీ వేయడంలో ప్రభుత్వం తప్పు లేదని కమిటీ రిపోర్టు వాస్తవాలు, అవాస్తవాలు గ్రహించామని కేసీఆర్, హరీష్ రావు లను ఇప్పుడే అరెస్టు చేయకండి అని తీర్పు ఇచ్చిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బాగంగా మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం బ్యారేజీలు కడితే వాటిలో బుంగలు పడ్డవి నిజం కాదా అని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కృంగిన విషయంలో అక్కడికి ఆ కాలంలో ఎవ్వరిని అనుమతించకుండా ప్యారా మిలటరీ దళాలను పెట్టింది నిజం కాద అని విమర్శించారు. కాళేశ్వరం నుండి ఒక్క చుక్క నీరు కూడా ఉపయోగించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరూపించిందని గతంలో కాంగ్రెస్ సర్కార్ నిర్మించిన ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచే సాగునీరు అందిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీలు రెండు ఒకటేనని వారిరువురు పరస్పరం రాజకీయంగా సహాయం చేసుకుంటారని అన్నారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారి కాళేశ్వరాన్ని సందర్శిస్తే కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ గారు వారు ఎందుకు సందర్శించారని అనడం విడ్డూరంగా ఉందని తెలిపారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఇష్టానుసారంగా మాలాడుతున్నారని వారికి చిత్తశుద్ధి లేదని వారి మాటలు వింటుంటేనే బిఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీలు రెండు ఒకటేనని తెలుస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయింది నిజం కాదా దీనికి కిషన్ రెడ్డి, బండి సంజయ్ మరియు బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల బీజేపీ పార్టీ వారికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని కేవలం సెంటిమెంటు రగిలిస్తూ బీజేపీ కేంద్రంలో అధికారం చేపడుతుందని రాష్ట్రంలో కేసీఆర్ కూడా తెలంగాణ సెంటిమెంట్ తో పది సంవత్సరాలు పరిపాలన చేశారని విమర్శించారు. ఎలాంటి సెంటిమెంటు ఎన్ని రోజులు ఉండవని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం పక్కా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నుగుల్లా మల్లయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కూర మల్లారెడ్డి, కట్కూరి సుధాకర్ రెడ్డి, అర్కటు సంతోష్, నర్సింహా రెడ్డి, బండారు రామూర్తి, ముత్యాలు నరేష్, డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## ఆసుపత్రిలో ఆపరేషన్ల సంఖ్య పెంచాలి

•జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 24/ అక్షరం న్యూస్ –:
గోదావరిఖని జనరల్ హాస్పిటల్‌లో శస్త్రచికిత్సల సంఖ్యను పెంచి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గోదావరిఖని జనరల్ హాస్పిటల్ పనితీరుపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్లలో సర్జరీలను తక్షణమే ప్రారంభించాలని, ముఖ్యంగా క్రిటికల్ కేర్ ఐసీయూలో సర్జరీలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకుని, అవసరమైన వైద్య సిబ్బంది నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో ఉన్న వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్, డిసిహెచ్ఎస్ శ్రీధర్, హెచ్ఓడీ డాక్టర్ మంజూష, డాక్టర్లు అనిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తికి కలెక్టర్ నీరాజనం

••ఉపాధి హామీలో రికార్డు సృష్టించిన స్వప్న.
•ఫీల్డ్ అసిస్టెంట్ స్వప్నకు రూ. 5 వేల నగదు పురస్కారం.



?పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 24/ అక్షరం న్యూస్ –:
కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన ఫేస్ అథెంటికేషన్ యాప్ ద్వారా కూలీల హాజరును నమోదు చేయడంలో స్వప్న విశేష ప్రతిభ పథకం అమల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా, ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామం జిల్లాలోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తోంది. గత వారం రోజులుగా నిరంతరాయంగా రోజుకు గరిష్టంగా 194 మంది కూలీలతో పని చేయిస్తూ జిల్లాలోనే రికార్డు స్థాయిలో కూలీల హాజరును నమోదు చేస్తున్నందుకు గాను, ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మిడి దొడ్డి స్వప్నను జిల్లా యంత్రాంగం అభినందించింది.? ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష స్వప్న కు రూ.5 వేల నగదు పురస్కారం చెక్ రూపంలో అందించి సత్కరించారు.? ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంలో కొలనూర్ గ్రామం ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. జిల్లాలోని ఇతర పంచాయతీలు కూడా ఇదే స్ఫూర్తితో కూలీలకు గరిష్ట స్థాయిలో పని కల్పించాలని ఆయన సూచించారు.? ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు జిల్లా కార్యక్రమ సమన్వయకర్త సత్యనారాయణ, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు వాస్తవాలు చేరవేయడమే మీడియా లక్ష్యం కావాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఏప్రిల్ 24 /అక్షరం న్యూస్–
మీడియా సంస్థలు ప్రజలందరికీ వాస్తవాలు తెలిసేలా వార్తలను ప్రచురించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కుమార్ దీపక్ కోరారు. శుక్రవారం నస్పూర్ కలెక్టరేట్‌లో జిల్లా పౌర సంబంధాల అధికారి మాదంశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన అక్రిడిటేషన్ కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు.?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2026–28 సంవత్సరాలకు గాను అర్హత గల వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేసే ప్రక్రియలో ప్రభుత్వ ఉత్తర్వుల (G.O. 252, Rt. 103) మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని కమిటీ సభ్యులకు సూచించారు.?సమావేశంలోని ముఖ్యాంశాలు:అర్హతకే ప్రాధాన్యత: అక్రిడిటేషన్ కోసం ఆన్‌లైన్‌లో అందిన దరఖాస్తులను కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి, కేవలం అర్హత గల జర్నలిస్టులనే ఎంపిక చేయాలని ఆదేశించారు.?నకిలీలపై నిఘా: సరైన గుర్తింపు లేని వ్యక్తులు పాత్రికేయులుగా చలామణి అవుతూ, అసలైన జర్నలిస్టులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్, అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.?విశ్వసనీయత: దినపత్రికలు, న్యూస్ ఛానళ్లు ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించడం ద్వారా సమాజంలో తమ విశ్వసనీయతను కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు.?ఈ కార్యక్రమంలో అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు రమేష్ రెడ్డి, సిద్ధార్థ, సురేష్ కుమార్, సత్యనారాయణ, ఇమాద్ ఉద్దీన్, ప్రకాష్ రెడ్డి, నవీన్ కుమార్, నరేష్, సదానందం, సంతోష్ మరియు పౌర సంబంధాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సొంతనిధులతో తాగునీటి బోరు బావి. తీరిన సమస్య

• ఎన్నికల హామీలు నెరవేర్చుకున్న వేళ.
• మాట తప్పని నేత సిద్ధి శ్రీధర్ గుప్తా.
• 8వ వార్డు ప్రజల హర్షం.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 24/అక్ష రం న్యూస్:ఎన్నికల హామీలను ఒకటొక టిగా నెరవేర్చుతూ ప్రజల మెప్పు పొందు తున్నాడు 8వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ సిద్ధిసిధర్ గుప్తా. రెండు నెలల క్రితం జరిగి న మున్సిపల్ ఎన్నికల్లో సిద్ధి శ్రీధర్ గుప్తా ఇ చ్చిన మాట ప్రకారం శుక్రవారం సొంత ని ధులతోబోరుబావితవ్వించారు. మున్సిపల్ ఎన్నికల్లో తన సొంత మ్యానిఫెస్టో ప్రకటిం చి ఆయన స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగారు. ప్రజలు బ్రహ్మరథం పట్టడం తో సిద్ధి శ్రీధర్ గుప్తా భారీ మెజారిటీతో విజ యం సాధించారు. జాతీయపార్టీలైన కాంగ్రె స్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గుప్త చేతిలో పరాజయం పాలయ్యారు. ఎన్నిక ల మేనిఫెస్టోలో ఆయన ఇచ్చిన హామీ ప్ర కారం ఆడపిల్ల పెళ్లికి 11 వేల రూపాయలు ఇస్తానన్న హామీని నెరవేరుస్తూ.. వార్డుకు చెందిన ఇద్దరు ఆడకూతురుల వివాహానికి 22 వేల రూపాయలు అందించారు. అలాగే ఆడకూతురు పుడితే10వేల రూపాయలు ఇస్తానని ప్రకటించిన నెరవేర్చారు. తన వా ర్డులోనిఉప్పర్ గల్లీలో నీటి ఎద్దడి తీర్చేందు కు సొంత నిధులతో బోరుబావి తవ్విస్తాన ని ఎన్నికల్లో మాట ఇచ్చి ఈరోజు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. సంవత్సరాల తరబడి నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ఉప్ప ర గల్లి వాసులకువేలాదిరూపాయలు ఖర్చు చేసి బోరు బావి తవ్వించడంపై గల్లి వాసు లు హర్షంవ్యక్తంచేస్తున్నారు. రాజకీయాల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కొంతమం దికే సాధ్యమని, అందులో సిద్ధి శ్రీధర్ గుప్తా వంటి వారు అరుదు అని పట్టణ ప్రజల పే ర్కొంటున్నారు.

## నైపుణ్యం ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు విదేశీ అవకాశాలను అందిపుచ్చుకోవాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఏప్రిల్ 24 /అక్షరం న్యూస్–
నిరుద్యోగ యువత కేవలం డిగ్రీలతో సరిపెట్టుకోకుండా, తాము ఎంచుకున్న రంగంలో ఏకాగ్రతతో నైపుణ్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పిలుపునిచ్చారు. శుక్రవారం నస్పూర్ కలెక్టరేట్‌లో సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ యువతకు నిర్వహించిన నైపుణ్యాభివృద్ధి, కెరీర్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రైవేట్ మరియు కార్పొరేట్ రంగాలలో ఉద్యోగ సాధనకు వృత్తిపరమైన నైపుణ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల (ఊజ) ద్వారా అందిస్తున్న ఆధునిక సాంకేతిక శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా జర్మనీ వంటి దేశాలలో ఎలక్ట్రీషియన్, నర్సింగ్, డ్రైవింగ్ విభాగాల్లో ఉన్న ఉపాధి అవకాశాలను వివరించారు. నైపుణ్యం కలిగిన యువతకు జర్మన్ భాష నేర్పించి విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు యువత తాము నేర్చుకునే కోర్సులకు క్రమం తప్పకుండా హాజరై, అప్రెంటిస్‌షిప్ ద్వారా క్షేత్రస్థాయి అనుభవం సంపాదించాలని సూచించారు. జాబ్ మేళాల ద్వారా నిరుద్యోగులకు స్థానిక సంస్థల్లోనూ ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, మేయర్ ధర్ని మధుకర్, ఎల్‌డీఎం తిరుపతి మరియు వివిధ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు వాకింగ్ ట్రాక్ ఎంతో ఉపయోగకరం

●-డైరెక్టర్ అండ్ ప్లానింగ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు- విజయలక్ష్మి.




మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 24/ అక్షరం న్యూస్ –:

మందమర్రి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో రూ.12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన వాకింగ్ ట్రాక్ పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు – విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు శ్రీమతి ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణలతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కే. వెంకటేశ్వర్లు సతీమణి విజయలక్ష్మి మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు ఈ వాకింగ్ ట్రాక్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. జి.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం సింగరేణి యాజమాన్యం ఈ సదుపాయాన్ని కల్పించిందని తెలిపారు. వ్యాయామం, నడక ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం లభిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టూ. జి.ఎం జి.ఎల్ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సి.హెచ్. అశోక్, డీజీఎం (పర్సనల్) ఎస్. శ్రీధర్ సూపర్ ఇంటెండెంట్ ఇంజనీర్ (సివిల్) , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, సింగరేణి అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# దాతలు అందుకుంటే బాబు ప్రాణాలు నిలబడుతాయి





● చిన్న వయసులో క్యాన్సర్ తో పోరాటం.

● వైద్యానికి రూ.35 లక్షల ఖర్చు మరో 20 లక్షలు కావాలి.

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 24/ అక్షరం న్యూస్–:

మందమర్రి రెండో జోన్ ప్రాంతానికి చెందిన వేనవంక నారాయణ– శ్రీలత దంపతులకు కూతురు మనస్విత కొడుకు రిషికేశ్వర్ సంతానం. రిషికేశ్వర్ మందమర్రి మాంటిస్సోరి పాఠశాలలో 4వ తరగతి, కూతురు మనస్విత మోడల్ పాఠశాలలో 8వ తరగతి పూర్తి చేశారు. నాలుగు నెలల క్రితం రిషికేశ్వర్ తోటి పిల్లలతో ఆడుకుంటూ ఒక్కసారిగా అస్వస్థతకు గురైయ్యారు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు మంచిర్యాల, కరీంనగర్, వరంగల్ ఆసుపత్రుల్లో హైదరాబాద్ చూపించిన నయం కాలేదు. దీంతో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయగా క్యాన్సర్ (బ్లడ్ క్యాన్సర్, ఏఎంఎల్)గా వైద్యులు నిర్ధారించడంతో రూ.35లక్షల అప్పు చేసి వైద్యం అందించారు. దొరికిన చోటల్లా స్తోమతకు మించి రూ. 35 లక్షలు అప్పు చేసి మరి నాలుగు నెలలుగా కొడుకుకు వైద్య చేయిస్తున్నారు. తమ్ముడిని రక్షించుకునేందుకు అక్క మనస్విత సైతం తన బోన్ మ్యారో'. ఇచ్చిందంటే ఆ కుటుంబంలో ప్రేమ అప్యాయతలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం పూర్తి వైద్యం అందించి బాబు బ్రతికి బయటకు రావాలంటే మరో రూ.20 లక్షల అవసరం ఉందని వైద్యులు తెలిపారు. మనసున్న దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. దాతలు ఎవరైన రిషికేశ్వర్ కు వైద్యం కోసం డబ్బులు ఇవ్వాలనుకుంటే గూగుల్ పే, ఫోన్పే నెంబర్: 9949156031 (వేనవంక నారాయణ శ్రీలత)కు పంపించాలని వేడుకున్నారు.

# ప్రతిభ రత్న అవార్డును అందుకున్న డాక్టర్ బాలు

●హైదరాబాద్ లోని రవీంద్రభారతిలోఅవార్డు ప్రధానం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 24/అక్షరం న్యూస్:కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రె డ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త, డాక్టర్ బాలు ప్రతిభ రత్న టాలెంట్ అవార్డు 2026 ను అందుకున్నారు.శుక్రవారం హైదరాబాద్ లో ని రవీంద్రభారతిలో ఏర్పాటు చేసన కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఐ విఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెం ట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ చైర్మన్ కొం పల్లి సత్యనారాయణ,నేషనల్ ఇన్ చార్జ్ బీ రెల్లిచంద్రశేఖర్ గుప్త లుసంయుక్తంగాతమ చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశా రు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ఎల్లవే ళలా కృషి చేస్తానని,మానవజీవితానికిసార్థ కత సేవా మార్గమేనని అన్నారు. తలసేమి యా బాధిత చిన్నారుల ప్రాణాలను కాపా డడం కోసం మరిన్ని రక్త దాన శిబిరాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని అన్నారు.

# కాసిపేట -1ఏ గనిలో మ్యాన్ రైడింగ్ సిస్టమ్ ప్రారంభం





● ఎస్.ఎం.ఈ ప్లాంట్ల తనిఖీ చేసిన డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 24/ అక్షర న్యూస్ –:

సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్లానింగ్ ఢ ప్రాజెక్ట్స్) కె.వెంకటేశ్వర్లు శుక్రవారం మందమర్రి ఏరియాలో పర్యటించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణతో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు ఉత్పత్తి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈపర్యటనలో భాగంగా డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు దంపతులు, జి.ఎం. ఎన్. రాధాకృష్ణ దంపతులు మందమర్రిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలకగా, వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంకాసిపేట 1ఏ గనిలో కార్మికుల రవాణా సౌకర్యం కోసం రూ. 4,26,25,314 అంచనా వ్యయంతో, 1350 మీటర్ల పొడవునా ఏర్పాటు చేసిన అత్యాధునిక 'మ్యాన్ రైడింగ్' వ్యవస్థను డైరెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గనిలో ఉద్యోగులు నడిచి వెళ్లే శ్రమను తగ్గించేందుకు, తక్కువ సమయంలో పని ప్రదేశానికి చేరుకునేందుకు ఈ సిస్టమ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. తద్వారా ఉత్పత్తి పెంపొందించడానికి ఎంతో సహకరిస్తుందని వారు అన్నారు.

అనంతరం ఆయన కే.కే ఓపెన్ కాస్ట్ గనిని వ్యూ పాయింట్ నుండి సందర్శించి, బొగ్గు వెలికితీత పనులను పర్యవేక్షించారు. అలాగే రామకృష్ణ పూర్ లో నిర్మిస్తున్న సర్ఫేస్ మిక్స్డ్ ఎమల్షన్ ప్లాంట్‌ను తనిఖీ చేసి, ప్లాంట్ లో జరుగుతున్న పనులు యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్లో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఏరియాలో జరుగుతున్న ఇతర సివిల్ మరియు సాంకేతిక పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను రక్షణతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో కాసిపేట గనిలో ఎస్.ఓ.టూ.జి ఎం జి.ఎల్ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, డీజీఎం పర్సనల్ అశోక్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ ,గని మేనేజర్ సతీష్, కళ్యాణఖని ఓసి లో ఎస్ ఓ టు జి ఎం జి ఎల్ ప్రసాద్, వీరభద్రరావు బెల్లంపల్లి రీజియన్ జిఎం క్వాలిటీ, కేకే ఓసి గని మేనేజర్ రామరాజు, ప్రాజెక్ట్ ఇంజనీర్ వెంకట వంశీధర్, సివిల్ ఎస్.ఈ శ్రీధర్,ఏరియా అధికారులు, వివిధ విభాగాల అధిపతులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల కండ్లల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ విప్



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 24(అక్షరం న్యూస్)

రైతుల కండ్లల్లో ఆనందం నింపడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మరియు ప్రభుత్వ విప్ పేర్కొన్నారు సందర్భంగా ఓదెల మండలం ఉప్పరపల్లి, గోపరపల్లి, హరిపురం, కొలనూరు, ఓదెల మరియు జీలకుంట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు రైతుల కండ్లల్లో ఆనందం నింపడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం తోటే ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయని అదేవిధంగా రైతు ఎలాంటి ఇబ్బంది పడకుండా ఆనందంగా ఉన్నాడని అన్నారు గత ప్రభుత్వం హాయంలో అనేక రకాల అవస్థలు పెట్టి రైతులను ఇబ్బందికి గురి చేశారని విపరీతమైనటువంటి తరుగు పేరుతో రైతులను నిలువు దోపిడీ చేశారని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులంతా ఆనందంగా ఉన్నారని ఎలాంటి కటింగ్ లేకుండా దాన్యం అమ్ముకునే విధంగా తానే ముందుండి ఎలాంటి సమస్యలు రాకుండా చూస్తున్నానని అన్నారు పుష్కలంగా అందించడంతో పంటలు సమృద్ధిగా పండుతున్నాయని అన్నారు ప్రజలంతా సంతోషంగా ఉండడమే తమ లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో విజయశాఖ అధికారి భాస్కర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి మండల పార్టీ నాయకులు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ గోపు నారాయణరెడ్డి గుండేటి ఐలయ్య యాదవ్ జైపాల్ రెడ్డి తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు పార్టీ కార్యకర్తలు ప్రజలు రైతులు పాల్గొన్నారు

# కూలీలు జాగ్రత్తలు పాటించాలి

● గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -24(అక్షరం న్యూస్ )

వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా, ఉపాధి హామీ కూలీల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామ సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు తన స్వంత ఖర్చుల తో 100మజ్జిగ ప్యాకిట్లు కొని పంచాయతీ పాలక వర్గం తో కలసి ఉపాధి హామీ కూలీల కు పంపిణి చేశారు ,ఎండ తీవ్రత బాగా ఉన్నందున కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలు ఎండల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. తలకు తప్పని సరిగా వేడి గాలులు, చెవులలో రాకుండా రుమాలు చుట్టుకోవాలన్నారుఉపాధి పనిని త్వరగా పూర్తి చేసి ఇంటికి చేరుకోవాలన్నారువేడి గాలుల పట్ల రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.పని ప్రదేశాల్లో జాగ్రత్తలు పాటించాలన్నారు.

పెరుగుతున్న ఎండల దృష్ట్యా కూలీల ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో మజ్జిగ ప్యాకిట్లు పంపిణి చేసినట్లు తెలిపారుఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ అస రంజిత్ వార్డు సభ్యులు.కరెడ్ల సునంద, గున్నాల వెంకటస్వామి,బాధ నరేష్, భానుక నాగారాజు, పంచాయతీ కార్యదర్శి బాలకిషన్ ఫీల్డ్ ఆస్టెంట్ కనకయ్య. ఆశా వర్కర్లు, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

# పలు కుటుంబలను పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రెసంజీవ రెడ్డి




ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)

ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు ఆది కేశవరావు తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి మృతురాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు అలాగే మడక గ్రామానికి చెందిన కోట గోపాల్ రెడ్డి తండ్రి కోట సంజీవ రెడ్డి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..అలాగే జీలకుంట గ్రామానికి చెందిన బిజెపి 176 బూత్ అధ్యక్షుడు జున్నుతుల శ్రీకాంత్ రెడ్డి తండ్రి జూనూతుల రవీందర్ రెడ్డి మరణించగా మృతుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు అలాగే కొమీరే గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు తోట్ల సతీష్ యాదవ్ కి ఆరోగ్య సమస్య తో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి స్వగృహం కి వెళ్లి కలిసి వారికి మనోధైర్యం కల్పించి ధైర్యంగా ఉండాలని ఈ కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి బీజేపీ నాయకులు కోమల ఆంజనేయులు.. బీజేవైఎం జిల్లా నాయకులు పుల్లూరి పృథ్వీరాజ్ ఆది సతీష్ కొల్లనూర్ మాజీ సర్పంచ్ వెంకటస్వామి అనిల్ రావు .రుపిరెడ్డి ఆదిరెడ్డి.. పుల్ల సధయ్య గౌడ్.కరెంగుల నవీన్. వంగల భాస్కర్ రెడ్డి..అగ్గి శ్రీనివాస్ గౌడ్. తోడీ రాజేందర్ .కిషన్ రావు..శ్రీకాంత్..శ్రీదర్..ప్రశాంత్..హరీష్..నరసింహా రెడ్డి.. తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకంలో ఆదర్శంగా నిలిచిన కొలనూర్ ఫీల్డ్ అసిస్టెంట్‌కు జిల్లా కలెక్టర్ నగదు పురస్కారం



ఓదెల/పెద్దపల్లి, ఏప్రిల్ 24:(అక్షరం న్యూస్) ఉపాధి హామీ పథకంలో ఆదర్శంగా నిలిచిన అసిస్టెంట్ స్వప్నకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నగదు పురస్కారం అందుకున్నకేంద్ర ప్రభుత్వం నూతనంగా ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన ఫేస్ అథెంటికేషన్ యాప్ ద్వారా కూలీల హాజరును నమోదు చేయడంలో ఓదెల మండలంలోని కొలనూరు ఫీల్డ్ అసిస్టెంట్ స్వప్న విశేష ప్రతిభ పథకం అమల్లో భాగంగా కొలనూర్ గ్రామం జిల్లాలోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తోంది. గత వారం రోజులుగా నిరంతరాయంగా రోజుకు గరిష్టంగా 194 మంది కూలీలతో పని చేయిస్తూ జిల్లాలోనే రికార్డు స్థాయిలో కూలీల హాజరును నమోదు చేస్తున్నందుకు గాను, ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మిడి దొడ్డి స్వప్నను జిల్లా యంత్రాంగం అభినందించింది.?ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్షలి స్వప్న కు ర 5,000 రూపాయలు నగదు పురస్కారం (చెక్ రూపంలో) అందించి సత్కరించారు.?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించడంలో కొలనూర్ గ్రామం ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. జిల్లాలోని ఇతర పంచాయతీలు కూడా ఇదే స్ఫూర్తితో కూలీలకు గరిష్ట స్థాయిలో పని కల్పించాలని ఆయన సూచించారు.?ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని,అదనపు జిల్లా కార్యక్రమ సమన్వయకర్త సత్యనారాయణ, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

## ఓదెలలో పంచగవ్య స్వర్ణ బిందుప్రాసన కార్యక్రమం



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)

స్థానిక రామాలయంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ చేతుల మీదుగా పంచగవ్య స్వర్ణ బిందు ప్రాసన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ కా ర్యక్రమం గోసేవ విభాగ్ ప్రముఖ్ మల్లేష్ మాట్లాడుతూ దీనివలన శరీరంలో ఉన్న మలినాలు తొలగిపోవడం తో పాటు పిల్లలో బుద్ధి మాశీధ్యశీ మరియు జ్ఞాపకశక్తి పెరగటం జరుగును. జిల్లాలో మొట్టమొదటి కార్యక్రమం ఓదెల గ్రామంలో జరుపుకోవడం చాలా అభినందించదగిన విషయం అని దాదాపు 150 వరకు చిన్నారులు ఈ కార్యక్రమంలో పాల్గొని బిందు ప్రాసం చుక్కలు స్వీకరించడం జరిగింది అని సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ మరియు వార్డు సభ్యులు రాజయ్య, మరియు ప్రవీణ్,అనిల్,రాజారాం గోసేవక్ నిర్వాహకులు మల్లేష్, ఐలయ్య ,శంకర్,అర్చన పాల్గొనడం జరిగింది

## పోలీసు జులుం నశించాలి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 24:

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెళ్ల కుండా రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ లోనె మాజీ హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, మాలోతు కవితను నిలిపివేయడంతో ఆగ్రహానికి గురైన బీఆర్ఎస్ శ్రేణులు పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా.. పోలీసు జులుం నశించాలి అంటూ నినాదాలు చేశారు. దీంతో పోలీస్ స్టేషన్ఆవరణలో కొద్ది సేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు

## ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 24 : మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను తహసీల్దార్ రాజేష్ రెడ్డితో పాటు మండల వ్యవసాయ అధికారి కరుణాకర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు, విత్తనాల అమ్మకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ మాత్రమే విత నాలు, ఎరువులను విక్రయించాలని షాపు యాజమానులకు సూచించారు. రైతులకు ఎరువులు, విత్తనాలు విక్రయించడంలో ఎలాంటి అవకతవకలు జరిగిన ఉపేక్షించేది లేదని అన్నారు



## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ చేసుకోవాలి

●ప్రతి ఒక్కరు ఓటర్ మ్యాపింగ్ చేసుకోవాలి

● తాసిల్దార్ ధీరజ్ కుమార్



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)

ఎన్నికల సంఘం రూపొందించిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని ఓదెల తాసిల్దార్ ధీరజ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా మరియు బిఎల్ఓ మావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటింటికి రెవిజినల్ భాగంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు గమనించాలని, 2002 సంవత్సరం దాటిన ఓటు హక్కు పొందిన వారంతా మీ తల్లిదండ్రుల వివరాలతో మీ సమీపంలో బి ఎల్ వో ల దగ్గర మ్యాపింగ్ చేయించుకోవాలని 2002 కన్నా ముందు ఓటర్ కార్డు ఉన్నవారు ప్రస్తుతం ఉన్న ఓటర్ వివరాలతో మ్యాపింగ్ చేయించుకోవాలని, మ్యాపింగ్ కోసం 2002 ఇంతకంటే ముందు ఉన్న ఓటర్ కార్డు వివరాలు ఓటు వేసిన ప్రాంతం యొక్క వివరాలు మీ బిఎల్ఓ కు అందజేయాలని ప్రతి ఇంట్లో ఉన్న ఓటర్ల వివరాలు సరిచేసి మ్యాపింగ్ చేసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఎన్నికల సంఘం ఓటర్ జాబితాలో పేర్లను ఎలా ఆడ్ చేస్తుందో తెలియజేశారు మీ పేరు ఓటర్ జాబితాలో ఎలా యాడ్ చేయాలి. ఎన్నికల కమిషన్ మీ చిరునామా గుర్తింపు ఎలా ధృవీకరిస్తుంది అంటే ఎన్యూమరేషన్ అనే పారం లో ఉంది ఇది మీ వరసత్వం ఓటర్ గుర్తింపు రెండిటికి ఇదే ముఖ్యమైన పత్రం ప్రతి ఓటర్కు ఎన్యూమరేషన్ ఫారం చాలా అవసరం భారతదేశంలో ఓట్ల జాబితాలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐ ఆర్ అని అన్నారు ఇది ఎందుకు అవసరం దానిలో ఏ వివరాలు నింపాలి అనేది ప్రతి పౌరుడు అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని ఎన్నికల కమిషన్ ప్రకారం ఎన్యూమ రే షన్ అనేది మీ వ్యక్తిగత కుటుంబాల ఓటర్ల జాబితాలో సరిగ్గా నమోదు చేయమని నిర్ధారించే పత్రం దీన్ని పూర్తి చేసి తర్వాత మీ కార్డును బిఎల్ఓ లు ధ్రువీకరిస్తారు ఓటు హక్కు ఉన్న ప్రతి భారతీయు పౌరుడికి ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా తప్పనిసరి అని అన్నారు ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు

## సారపాకలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపుదాడి

●11 మంది అరెస్ట్ -- రూ.57 వేల నగదు స్వాధీనం..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో అక్రమంగా నడుస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపుదాడి చేశారు.విశ్వసనీయ సమాచారం మేరకు సారపాకలోని ఓ జామాయిల్ తోటలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు అకస్మాత్తుగా దాడి చేయగా, అక్కడ పేకాట ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నారు.

ఈ దాడిలో రూ.57,000/- ల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వారిని బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో అక్రమ కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ తెలిపారు.అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో పోలీసుల చొరవను స్థానికులు అభినందించారు.బూర్గంపాడు పోలీసులు పేకాటలో పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసారు.

## గ్రామాభివృద్ధికి ప్రజలందరూ తోడ్పాటు అందించాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 24: గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, అప్పుడే సంపూర్ణ గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ తూడి వెంకటేషం అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండలంలోని శ్రీమన్నారయణపురం గ్రామంలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో సర్పంచ్ తూడి వెంకటేషం మాట్లాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గజ్జల నగేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేందర్, జిపివో అంజలి, వార్డు సభ్యులు కోడిదేటి శ్రీనివాస్, చింత జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఈపీఎఫ్ఓ నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

●ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు ఏప్రిల్ 27న (సోమవారం) ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు “నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సత్తుపల్లి మునిసిపాలిటీ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్టు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించ బడతాయి అని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఉద్యోగ విరమణ పొందుతున్న హోం గార్డుకు ఆత్మీయ వీడ్కోలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పోలీస్ శాఖలో గత 36 సంవత్సరాలుగా హోంగార్డ్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న హోంగార్డు ఎం.డి.షరీఫుద్దీన్కు డీసీపీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్ పూలమాల వేసి, శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,హోం గార్డ్స్ ఆర్ఐ పెద్దన్న, ఆర్ఐ (అడ్మిన్) శేఖర్,ఆర్ఐ మల్లేశం (ఎంటిఓ)తదితరులు పాల్గొన్నారు.

## బ్యాట్మెంటన్ వేసవి శిక్షణకేంద్రంను ప్రారంభిస్తున్న..వైరా మున్సిపల్ చైర్మన్ కాపా. చంద్రకళ మురళీకృష్ణ,

●వైస్ చైర్మన్ కట్ల సంతోష్,

●జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్

●అధ్యక్షులు కాపా మురళీకృష్ణ,

●కోచ్ అంజాత్ పాషా



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 వైరా ( అక్షరం న్యూస్)

బ్యాట్మెంటన్ వేసవి శిక్షణ కేంద్రం వైరా మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఇండోర్ స్టేడియంలో వైరా మున్సిపల్ చైర్మన్ కాపా. చంద్రకళ మురళీకృష్ణ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ అధ్యక్షులు కాపా మురళీకృష్ణ, కోచ్ అంజాత్ పాషా చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని, క్రీడల పట్ల మక్కువ చూపి మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు యువత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్ టి పిసి కేంద్రీయ విద్యాలయంలో రీజియన్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన. ఎన్టీపీసీ ఈ డి చందన్ కుమార



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణిస్తూ ఉత్తమ క్రీడాకారులు ఎదగాలని రామగుండం ఎన్టిపిసి ఈ డి చందన కుమార్ సమంత అన్నారు. కేంద్రీయ విద్యాలయ రీజనల్ బ్యాట్మెంటన్ పోటీలను శుక్రవారం ఉదయం ఎన్టిపిసి పెర్మనెంట్ టౌన్షిప్ స్పందన క్లబ్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈడీ చందన కుమార్ సమంత మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో వల్ల శారీరకంగా మానసికంగా ఎదుగుదలతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు, మూడు రోజులపాటు జరిగే బ్యాట్మెంటన్ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. వేసవి సందర్భంగా ఎండ వెడిని తట్టుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు, ఈ సందర్భంగా రామగుండం ఎన్టీపీసీ కేంద్రీయ విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపాల్ సర్దార్ భాష మాట్లాడుతూ శుక్రవారం నుండి ఆదివారం వరకు కేంద్రీయ విద్యాలయ రీజనల్ బ్యాట్మెంటన్ పోటీలు ఆసక్తికరంగా జరుగుతాయని అన్నారుద పోటీలలో అండర్ 14 అండర్ 17 అండర్ 19 లో బాలబాలికలకు రీజనల్ స్థాయి పోటీలు జరుగుతున్నాయని అన్నారు పోటీలలో హైదరాబాద్ డివిజన్ పరిధిలోని తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ చెందిన 36 కేంద్రీయ విద్యాలయాలకు చెందిన 137 మంది క్రీడా విద్యార్థులు పాల్గొంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ఆర్, ఏజియం సాగర్ రంజన్ సాహు, ఎన్ టి పి సి ధన్వంతరి సీఎంఓ లహరి తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## నరసింహారావు పేటలో చలివేంద్రాని ప్రారంభించిన తల్లాడ ఎస్సై వెంకటేష్

●23 వేల రూపాయల విలువ గల ప్రిజ్ చలివేంద్రానికి అందించిన పిన్ని శ్రీనివాసరావు

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /ఏప్రిల్ 24( అక్షరం న్యూస్)

గోపాలపేట గ్రామపంచాయతీ పరిధిలోని నరసింహారావు పేట లో శు క్రవారం ఎస్సై వెంకటేష్ చలివేంద్రాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహారావు పేటలో ఇటీవల మరణించిన పిన్ని ప్రశాంత్ జ్ఞాపకార్థం,తండ్రి పిన్ని శ్రీనివాసరావు 23 వేల రూపాయల గల ఫ్రిజ్ ను చలివేంద్రానికి బహుకరించడం అభినందనీయం అన్నారు. ఈ చలివేంద్రం ద్వారా వేసవికాలంలో ప్రజలకు తమ దాహం తీర్చుకొనుటకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. చలివేంద్రానికి ఫ్రిజ్ బహూకరించిన పిన్ని శ్రీనివాసరావును ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు, గోపాలపేట సర్పంచ్ తాళ్ల సుధారాణి, నరసింహారావుపేట ఉపసర్పంచ్ సత్యనారాయణ తిరుమలయ్య, నాగేశ్వరరావు తాళ్ల వెంకటి, స్థానిక నరసింహారావుపేట గ్రామస్తులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి మోసపూరిత వైఖరి పట్ల ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య





- మాజీ హోం శాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి
- -పోలీస్ స్టేషన్ వద్ద జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బైటాయింపు
- -బీఆర్ఎస్ నాయకుల పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 24: సీఎం రేవంత్ రెడ్డి అహంకారపూరిత వైఖరి వల్లనే నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్ గౌడ్ ఆత్మహత్య చేసుకున్నాడని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెళ్తున్న మమ్ములను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమని మాజీ హోం శాఖ మంత్రి, చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇం ద్రారెడ్డి పోలీసుల తీరుపై మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెను నీరు గార్చడానికి, రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు డ్రైవర్లు, కండక్టర్లతో బస్సులు నడిపేంద కు చర్యలు తీసుకుంటున్న విషయాన్ని జీర్ణించుకోలేక నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్ గౌడ్ గురువారం ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే..శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి అతని అంత్యక్రియలలో పాల్గొనడానికి వెళ్తున్న మాజీ హోం శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, మాలోతు కవితను శుక్రవారం రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోమల్ల టోల్ ప్లాజా వద్ద సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్ కు తరలించారు. సమాచారం తెలుసుకున్న జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పోలీస్ స్టేషన్ కు చేరుకోవడంతో పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించిన నిర్లక్ష్య దోరణి ఆర్టీసీ డ్రైవర్ నిండు ప్రాణాన్ని బలిగొందని, అతని కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్రేషియాతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, మాలోతు కవిత మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికుల పట్ల అహంకారపూరితంగా వ్యవహరించడం వల్లనే శంకర్ ఆత్మహత్య చేసుకున్నడంటే.. ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యనే అని, కార్మికుల సమస్యలను పరిష్కరించలేని దుస్థితి రాష్ట్రంలో నెలకొని ఉండడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బండి సంజయ్ కు రాచ మర్యాదలతో అనుమతించిన అటు ప్రభత్వం.. ఇటు పోలీసులు మమ్ములను పరామర్శించడానికి అనుమతించక పోవడంలోని అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్ గౌడ్ కుటుంబసభ్యులను పరామర్శించడానికి వెళు_న్న సబితా ఇంద్రారెడ్డి, బోయినపల్లి వినోద్ కుమార్, మాలోతు కవితను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరిలించడం దుర్మర్గామని, కాంగ్రెస్ ఇచ్చిన హామీల ప్రకారం ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ ఇవ్వండి... యూనియన్లను పునరుద్ధరించండి.. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి ఇవ్వాల్సిన రూ.3 వేల కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీర్ఎస్ నాయకులు రాజిరెడ్డి, సిద్దులు, వారాల రమేష్, ముసిపట్ల విజయ్, గూడ కిరణ్ కుమార్, ఎడ్ల బాలరాజు, ముప్పిడి శ్రీనివాస్, సాంబ తదితరులు పాల్గొన్నారు

## ఎన్టిపిసి బచ్చన్ స్కూల్‌లో వేసవి కరాటే శిక్షణ శిబిరం ప్రారంభం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం

విక్టరీ శోతాకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి కృష్ణ నగర్‌లోని బచ్చన్ స్కూల్ క్యాంపస్ గ్రౌండ్‌లో పిల్లలకు ఘనంగా కరాటే సమ్మర్ క్యాంప్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ కరాటే మాస్టర్ సురేష్ ప్రారంభించి శిక్షణ శిబిరానికి శ్రీకారం చుట్టారు. ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా చిన్నారులు మరియు యువతలో శారీరక దృఢత్వం, ఆత్మరక్షణ నైపుణ్యాలు, క్రమశిక్షణ, ధైర్యం వంటి లక్షణాలను పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ శిక్షణ పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చే దిశగా కీలక పాత్ర పోషిస్తుందని మాస్టర్ సురేష్ వివరించారు.

ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన ట్రైనర్లు పాల్గొని విద్యార్థులకు ప్రాథమిక కరాటే సాంకేతికతలతో పాటు ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించనున్నారు. సమ్మర్ సెలవులను సద్వినియోగం చేసుకునే మంచి అవకాశంగా ఈ క్యాంప్ నిలుస్తుందని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. స్థానికంగా ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందడంతో పాటు, సమాజంలో క్రమశిక్షణతో కూడిన వ్యక్తులుగా ఎదగడానికి దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ నాయకులకు రైతుల పక్షన మాట్లాడే అర్హత లేదు

- పత్రిక సమావేశంలో రాష్ట్ర
- గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో రాష్ట్ర

గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు..అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు రైతుల పక్షాన ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు..మీకు రైతుల పక్షాన మాట్లాడే అర్హత లేదన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో చరిత్రలో పండనంతా విధంగా గత సంవత్సరం,ఈ సంవత్సరం వరి, మొక్కజొన్న పండడం హర్షనీయమన్నారు.. రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు.. దానికి తక్కట్టుగానే ప్రభుత్వం అన్ని విధాలుగా రైతు పండించిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు..రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కోనుగోలు చేస్తామన్నారు..వీరు మోసలి కన్నీరు కారుస్తూ, సానుభూతిని తెలియజేయనవసరం లేదని హెచ్చరించారు..రైతులు అంత యార్డ్ లలో బస్తాలను కాటాలు వేసుకునే పనుల్లో ఉన్నారు..రైతులకు అవసరం ఉన్న చోట కోనుగోలు కేంద్రాలను తెరిచి,ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం సృష్టమైన ఆదేశాలు జారీ చేసింది అని పేర్కొన్నారు..ప్రభుత్వానికి ఎంత కష్టమైన,నష్టమైనా భారించడానికి సిద్ధంగా ఉన్నామని ఈ జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,తుమ్మల నాగేశ్వరరావు ,పోంగులేటి శ్రీనివాసరెడ్డి సృష్టమైన ఆదేశాలు ఇచ్చారు..ఇప్పటికే మూపై కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు..ఇంకా అవసరమైతే ఏర్పాటు చేస్తామన్నారు..ఇప్పటికే 50వేల మెట్రిక్ టన్నులు కోనుగోలు కేంద్రాల ద్వారా కోనుగోలు చేయడం జరిగిందని తెలిపారు..ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య,బాలగంగాధర్ తిలక్,బాణాల లక్ష్మణ్,పాలకుర్తి నాగేశ్వరరావు,మూడుమూంతల గంగారాజు తదితరులు పాల్గొన్నారు..

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం ఎంపీడీవో శ్రీధర్ రాజు

- చలివేంద్రం ప్రారంభించిన
- మల్లావరం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని మల్లావరం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్ర ప్రారంభించే కార్యక్రమానికిఈముఖ్యఅతిథిగా హాజరై చలివేంద్రాన్ని ఎంపీడీవో శ్రీధర్ రాజు సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మనసుతో అలోచించి అందిస్తున్న ఈ చల్లటి మంచినీటి సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లోని ప్రజలకు నుండే కాకుండా చుట్టుపక్కల వచ్చే వారి కోసం చలివేంద్రంను ఏర్పాటు చేసి వారి దాహార్తిని తీర్చడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలోదఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రం యశోద, పంచాయతి కార్యదర్శి ఎస్ కె సిద్ధిక్ మియా, సిపిఎం తల్లాడ ప్రధాన కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు, ఎర్రి కృష్ణారావు, భూక్యా అంజయ్య, సీనియర్ పాత్రికేయులు దాసరి శ్రీనివాసరావు, వార్డ్ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంచనపల్లిలో రెండు రోజుల పాటు గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 24: మండలంలోని కంచనపల్లి గ్రామంలో ఈ నెల 26 నుంచి 27 వరకు గ్రామ దేవతలైన బొడ్రాయి, శ్రీదుర్గామాతా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని సర్పంచ్ గొంగళ్ల అబ్రహాం, దేశ గురువు దాసరి ధనుంజయ రెడ్డి, గ్రామ పురోహితులు మూగు ఉపేంద్ర శర్మ, బత్తోజు రాకేష్ తెలిపారు. ఈ నెల 26న (ఆదివారం) తెల్లవారు జామున 3.08 గంటలకు బొడ్రాయి శీతల యంత్ర, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం, ఉదయం 4 గంటల నుండి బలిహరణ కార్యక్రమం, సాయంత్రం 5 గంటల నుండి బొడ్రాయి బోనాలు ఉంటాయని, అలాగే 27న (సోమవారం) ఉదయం దుర్గామాతా విగ్రహ ప్రతిష్టాపన, రాత్రి 9 గంటల నుండి దుర్గామాతా బోనాల కార్యక్రమం ఉంటుశీదని, గ్రామస్థులందరూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరుతున్నారు. 28న (మంగళవారం) విందు కార్యక్రమంతో గ్రామ దేవతల ఉత్సవాలు ముగుస్తాయని కమిటీ సభ్యులు తెలిపారు

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థికి సైకిల్ వితరణ




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24/ వైరా (అక్షరం న్యూస్)

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాలా పుల్లారావు ఆధ్వర్యం లో లయన్ ఉంద్రు శ్యామ్ బాబు వరలక్ష్మి ల కుమార్తె ఉంద్రు అక్షర సిరి పుట్టినరోజు సందర్భం గా వైరా కు చెందిన 20 వ వార్డ్ విద్యార్థిని షేక్ సన కి సైకిల్ అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఆదుకోవటం లో గ్రేట్ విజన్ క్లబ్ ముందు ఉంటుంది అని తెలిపారుఈ కార్యక్రమము లో మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకరరావు ఓషె చింతోజు నాగేశ్వరరావు తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ ఉయ్యూరు రామకృష్ణ జాలా మహాలక్ష్మి కె గోపి, నాగేశ్వరరావు,మెడికోస్ ఉంద్రు అజయ్ బాబు,రాశ్విక్ మరియు 20 వ వార్డ్ వాంకుడోత్ బిక్యా ఉపేంద్ర పృథ్వి ఖాజా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ పంచాయతీరాజ్ దినం రోజున గ్రామ సభ






ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 /తల్లాడ (అక్షరం న్యూస్)

జాతీయ పంచాయతీరాజ్ దినం సందర్భంగా గ్రామ సభ, తల్లాడ మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో గ్రామ సభను సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీధర్ రాజు పాల్గొని సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల గురించి క్లుప్తంగా వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించుకొని ముందు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రం యశోద, పంచాయతి కార్యదర్శి ఎస్ కె సిద్ధిక్ మియా, సిపిఎం తల్లాడ మండల ప్రధాన కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు,మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు, మాజీ సర్పంచ్ మేడి సీతారాములు, సీనియర్ పాత్రికేయులు దాసరి శ్రీనివాసరావు, ఎర్రి కృష్ణారావు, భూక్యా అంజయ్య,వార్డ్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంజయ్య నగర్ స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు

● టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరిన ఆంజనేయులు సాగర్



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి ఏప్రిల్ 24: అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీలో స్మశాన వాటిక పునరుద్ధరణ కోసం గతంలో సమర్పించిన వినతి పత్రాలకు స్పందించిన అధికారులు ప్రత్యేకంగా నిధులను మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలనే ఉద్దేశంతో డివిజన్ సీనియర్ నాయకులు ఆంజనేయులు సాగర్ గారు సంబంధిత ఎస్ఈ సక్కుబాయి ని కలిసి చర్చించారు. దీనికి స్పందించిన ఎస్ఈ త్వరలోనే టెండర్ ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ (డీఈ) స్వప్న పాల్గొన్నారు, డివిజన్ పరిధిలో ఉన్న వీధి దీపాల సమస్యను గతంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. మరోసారి వారి దృష్టికి తీసుకువెళ్లి, వెంటనే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందిస్తూ వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది.


## స్వచ్ఛ సర్వేక్షన్లో సిబ్బంది కృషి మరువలేనిది ఉత్తమ ర్యాంకు సాధించగలం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఉత్తమ ర్యాంక్ సాధించేలా సిబ్బంది పని చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. శానిటేషన్ విభాగంలో పని చేస్తున్న డ్రైవర్లు, పారిశుధ్య సిబ్బందితో శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విధులు నిర్వర్తించే సమయంలో రక్షణ కల్పించే తొడుగులు ధరించాలని అన్నారు.వేసవికాలంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వర్తించాలని అన్నారు.ఎండాకాలంలో సమయ మార్పుపై ఆలోచిస్తున్నామని అన్నారు. స్పెషల్ డ్రైవ్ లో అధికారులు ,శానిటేషన్ సిబ్బంది సమర్థంగా సేవలందిస్తున్నారని అభినందించారు. డ్రైవర్లు, డ్రైన్ క్లీనర్ లు , జవాన్లు చక్కగా పని చేస్తూ లక్షల రూపాయలు నగర పాలక సంస్థకు ఆదా చేస్తున్నారని అన్నారు.డ్రైవర్లు తమ వాహనాలను మంచి కండిషన్ లో శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇంధన పొదుపు పాటించాలని అన్నారు.ప్రతి వాహనం నిత్యం కనీసం 250 ఇండ్లనుండి సేకరించడంతో పాటు రెండు సార్లు డంపింగ్ యార్డ్ కు వెళ్లాలని అన్నారు. చెత్త బండి వచ్చిందని ప్రజలను అప్రమత్తం చేయడానికి వాహనాల మైక్ లు పని చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి, ఎస్.ఇ. గురువీర, ఇ .ఇ . పి.వి.రామన్, డి.ఇ. శాంతి స్వరూప్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీపాల్ , జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## నగర అభివృద్ధికి అవరోధంగా పరిణమించిన చెత్తనంతా తొలగించే పనిలోనే ఉన్నాం మేయర్ మహంకాళి స్వామి



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నగర అభివృద్ధికి అవరోధంగా పరిణమించిన చెత్తనంతా ఏరివేస్తామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. వార్డు సందర్శనలో భాగంగా శుక్రవారశీ 36 వ డివిజన్ గాంధీ నగర్ లో స్థానిక కార్పోరేటర్ కల్వల పద్మావతి తో కలిసి పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాన్ని నవ నిర్మాణం చేయాలనే సంకల్పంతో ఎంఎల్ఏ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఇచ్చిన పిలుపునందుకొని చెత్త రహిత రామగుండంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని తమ పాలక వర్గం ఆద్వర్యంలో కొనసాగిస్తున్నట్లు తెలిపారు . నగరాన్ని పూర్తి స్థాయిలో శుభ్ర పర్చేశీతవరకు విశ్రమించలేదని అన్నారు.నగరంలో గత 20 ఏళ్లుగా కాలువల్లో సరిగా పూడిక తొలగించలేని దుస్థితిలో తాము నగర పాలక సంస్థపై ఎలాంటి అదనపు ఆర్థిక భారం పడకుండా అందుబాటులో ఉన్న మునిసిపల్ వాహనాలు , మునిసిపల్ సిబ్బందితో పూడిక తీత పనులు చేయిస్తున్నామని అన్నారు. ఇరుకు వీధుల కారణంగా చెత్త సేకరించడానికి ఆటో ట్రాలీ , ప్రాణాంతక పరిస్థితుల్లో అంబులెన్స్ రాకుండా ఉన్నందున ఇంటి ముందు నిర్మించుకున్న గద్దెలను స్థానికులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని అన్నారు. కాలువల ప్రక్కన నివసిస్తున్న వారు చెత్త ను కాలువల్లో పడ వేయకుండా మున్సిపల్ ట్రాలీ లకు ఇవ్వాలని కోరారు. ఎవరైనా చెత్త కాలువలో పడవేస్తే సామాజిక భాధ్యత గా ఫోటో తీసి మునిసిపాలిటీకి పంపించాలని కోరారు. ఖాళీ స్థలాల్లో కూడా చెత్త వేయవద్దని వాటిని అందరికీ ఉపయోగపడేలా నగర పాలక సంస్థ అభివృద్ది చేస్తుందని అన్నారు. ఎప్పటికప్పుడు శుభ్రం చేయడానికి వీలుగా కాలువలపై ఆక్రమణలు లేకుండా చూసుకోవాలని అన్నారు. చెత్త జమయ్యే ప్రాంతాలను గుర్తించి ప్రజలకు అవగాహన కలిగేలా అక్కడ బోర్డులు ప్రదర్శించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు రంజిత్ , మారెల్లి రాజిరెడ్డి , గడ్డం శ్రీనివాస్, విజయ్ తదితరులతో పాటు నగర పాలక పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్. ఇ . గురువీర , ఇ .ఇ . పి. వి . రామన్ , డి . ఇ . లు అఫ్తాబ్ , జగదీష్ , ఎ ఇ లు అన్వేష్ , టి పి ఎస్ నవీన్ , సానిటరి ఇన్స్పెక్టర్ సంపత్ , జవాన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలు సాకారం





● జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం బిల్లుపాడు, జీకే నగర్ కాలనీలోఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ హాజరై గృహప్రవేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎస్.కె జమీల్,దంపతులు నల్లగట్ల వెంకటి దంపతుల తమ సొంత ఇంటిలోకి అడుగుపెట్టడంతో వారికి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా జక్కంపూడి కిషోర్ మాట్లాడుతూ సొంతింటి కల నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగపడుతుందని, రానున్న రోజుల్లో మరింత మంది పేద కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సామినేని రామప్పరావు, జక్కంపూడి రమేష్, ఆర్ ఎం పి రామకృష్ణ,ఇనబనూరి బాబు, ఎస్ కే జాన్ పాషా, బందుమిత్రులు పాల్గొన్నారు.

## ఇందిరా నగర్ నుండి గౌతమి నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ సమీప మూలమలుపు వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో నగర మేయర్ మహంకాళి స్వామి కీలక చర్యలు చేపట్టారు..





ఇటీవల ఈ మలుపు వద్ద జరిగిన ప్రమాదంలో ఒక మహిళా టీచర్ మరణించిన ఘటన ప్రజల్లో ఆందోళన కలిగించింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు నగర మేయర్ మహంకాళి స్వామి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలన నిర్వహించారు.మలుపు వద్ద కనిపిస్తున్న ప్రమాదకర పరిస్థితులకు కారణమైన అడ్డంకులను గుర్తించి, రహదారి దృశ్యాన్ని అడ్డుకుంటున్న భవనం ఎంక్రోచ్‌మెంట్‌ను తొలగించారు. ఈ చర్యతో వాహనదారులకు స్పష్టమైన వీక్షణం లభించి ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో కూడా ఇటువంటి సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానికులు ఈ చర్యను స్వాగతిస్తూ, ప్రమాదాలకు అడ్డుకట్ట పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి 50 లక్షలు, ఉద్యోగం ఇవ్వాల్సిందే



బీజేపీ నేత కందుల సంధ్యారాణి డిమాండ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తోందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని బీజేపీ నేత కందుల సంధ్యారాణి మండిపడ్డారు. గోదావరిఖని బస్ డిపో ముందు 3వ రోజు సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ఆమె ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆర్టీసీ కార్మికుల కష్టాలు పట్టించుకోవడం లేదని, వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్ల బాధలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇటీవల నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, ఆయనను చంపింది ఈ ప్రభుత్వమేనని ఆరోపించారు. మృతుడు శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం కచ్చితంగా ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడంతో పాటు 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా వెంటనే ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేస్తామని చెప్పిన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. భేషరతుగా కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఒప్పుకొని వారికి న్యాయం చేయాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే ఇప్పుడు మరింత దారుణమైన పరిస్థితి నెలకొందని సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు సకాలంలో రాక, బకాయిలు చెల్లించక కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆమె అన్నారు. కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఉంటుందని, వారి హక్కుల కోసం అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. డిపో గేటు వద్ద బైఠాయించిన కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. రేవంత్ ప్రభుత్వం దిగి వచ్చే వరకు సమ్మె విరమించేది లేదని కార్మిక సంఘాల నేతలు స్పష్టం చేశారు. కార్మికుల త్యాగాలతో నడిచే ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సులవ లక్ష్మీ నరసయ్య - పద్మ, మరియు మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, వెల్తూరి సరిత - రాజయ్య,పాకాల నరసింహారెడ్డి,బియ్యాల మహేందర్,పంగ రవి,మాదరబోయిన రాకేష్,సునీల్, జక్కన బాలు,జక్కుల ప్రవీణ్ - పద్మ,శిలారపు కళ్యాణ్,బండారి శాం పటేల్, సింగారం శ్రీకాంత్ ,బుంగ మహేష్,శారద,తిరుమల, ఆల్చేరి గౌరీ శంకర్ మరియు ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై బిఎంఎస్ వినతిపత్రం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ స్టేట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ (బిఎంఎస్), ఎన్టిపిసి రామగుండం యూనిట్ నాయకులు శుక్రవారం హెచ్ఆర్ ఏజీఎం సాగర్ రంజాన్ సాహు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు ముఖ్యంగా మూడు అంశాలను ప్రస్తావించారు. మొదటగా, 2019 మరియు 2022 సంవత్సరాలలో జరిగిన ఒప్పందాలలో పేర్కొన్న సీనియర్ కార్మికుల ప్రమోషన్ పాలసీ మరియు ఐటీఐ అర్హత కలిగిన కార్మికుల ప్రమోషన్ విధానాలను అమలు చేయకుండా, వాటికి విరుద్ధంగా కొత్త స్కిల్ కార్మికులను నియమించే విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. రెండవది, 2023లో చేరిన డిపెండెంట్ కార్మికులు సంవత్సరానికి 240 రోజులు పూర్తి చేసి మూడు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ వారికి అందాల్సిన అలవెన్సులు ఇవ్వడం లేదని తెలిపారు. మూడవది, ఆన్‌లైన్ కాంట్రాక్టర్ల కారణంగా కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. విశాఖపట్నం, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో కాంట్రాక్టర్లు ఉండటం వల్ల ఇక్కడ పనిచేస్తున్న కార్మికులు ఈఎస్ఐ లీవులు మరియు ఇతర బెనిఫిట్స్ సక్రమంగా పొందలేకపోతున్నారని, కాంట్రాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో సమస్యలకు సరైన పరిష్కారం దొరకడం లేదని తెలిపారు. ఈ సమస్యలపై హెచ్ఆర్ ఏజీఎం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ బి ఎం ఎస్ నేతలు. సాగర్ రాజు, భాస్కర్ రెడ్డి, చల్ల సత్యనారాయణ రెడ్డి, బిఎంఎస్ అనుబంధ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు కంది శ్రీనివాస్, త్రిదండపాణి శ్రీనివాస్, లోకనాథన్, మిట్టపల్లి సతీష్, పల్లెర్ల సందీప్, లెక్కల పవన్, గొల్లూరి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఏ బి ఏ పి తమిళ్ నాడు ఎన్నికల అధికారిగా జనగామ తిరుపతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ అంతర్గత ఎన్నికలలో భాగంగా తమిళ్ నాడు రాష్ట్రంలో ఈ నెల 25, 26 న డిండిగల్, త్రిచ్చి, కరూర్, తిరుప్పూర్ జిల్లాలో జరిగే ఏ బి ఏ పి ఎన్నికలకు గోదావరిఖని నుండి ఆసంస్థ తెలంగాణ రాష్ట్ర పి ఆర్ ఓ జనగామ తిరుపతి ఎన్నికల అధికారిగా నియమితులయ్యారు. ఈ అవకాశం కల్పించిన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షులు శ్రీ అయ్యప్ప దాస్ కి, ట్రస్ట్ సెక్రెటరీ వెంకటేషన్ కి, వంశీ కృష్ణ కి జనగామ తిరుపతి ధన్యవాదములు తెలిపారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభను తమిళ్ నాడు రాష్ట్రంలో మరింత పటిష్టపరుచట కోసం పారదర్శకంగ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చల్లా రవీందర్ రెడ్డి మరియు పలువురు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యులు జనగామ తిరుపతి కి అభినందనలు తెలిపారు

## ఆర్టీసీ సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఐ ఎఫ్ టీ యు నిరసన

- **ఆత్మహత్యలు కాదు పోరాడి సాధించుకుందాం కార్మిక వర్గానికి ఐ కృష్ణ. పిలుపు.**




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆర్టీసీ కార్మికుల సమ్మె పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా బాధ్యతరాహిత్యం గా వ్యవహరిస్తుందనీ. వెంటనే ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి సమ్మెను నివారించాలని డిమాండ్ చేస్తూ ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం గోదావరిఖని పైలాన్ చౌరస్తా వద్ద ఐ ఎఫ్ టీ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా లిఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ.లి మాట్లాడుతూ..ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరాకరణ వైఖరిని కలిగి ఉన్నదనీ. ప్రజా శ్రేయస్సు రాష్ట్ర ప్రయోజనాల దృష్టిలో పెట్టుకుని సమ్మెలో ఉన్న కార్మికులకు నాయకత్వం వహిస్తున్న కార్మిక సంఘాల జేఏసీ నాయకత్వాన్ని చర్చకు ఆహ్వానించి కార్మికుల డిమాండ్ల పరిష్కారం దిశగా ఆలోచించే స్థితిలో ప్రభుత్వ ఉన్నట్లు గా కనపడడం లేదన్నారు. సమ్మె ప్రారంభమైన రెండవ రోజునే తమ డిమాండ్ల పరిష్కారం కోసం వరంగల్ జిల్లా నర్సంపేటలో ఒక డ్రైవరు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు ఖమ్మం కు చెందిన భద్రాచలం డిపో డ్రైవరు గడ్డి మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు.ఆర్టీసీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ కార్మికుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఐ ఎఫ్ టీ యు డిమాండ్ చేస్తుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మెను చేయాలని లేని పక్షంలో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఐ కృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, జిల్లా నాయకులు ఐ రాజేశం,ఎం దుర్గయ్య, ఎం కొమరయ్య,ఎడ్ల రవికుమార్,ఎస్ ప్రసాద్, పోగుల శేఖర్,ప్రభాకర్, ఆర్టీసీ కార్మిక సంఘాల జే ఏ సీ. నాయకులు నాగరాజు, మాతంగి తిరుపతి, సిరికొండ రమేష్ ,ఎస్ఎస్ కుమార్, ఆంజనేయులు, రాయలింగు, రంగన్న, రమేష్, సామెల్ ,ఏవి స్వామి, వెంకటస్వామి. తదితరులు పాల్గొన్నారు.

## చర్చి కాంపౌండ్ వంతెన పై ట్రాఫిక్ ఆంక్షలు

**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)

ఖమ్మం నగరంలో గల చర్చి కంపౌండ్ వంతెన మరమ్మత్తుల నేపథ్యంలో వన్ వే లో రాకపోకలు కొనసాగుతాయని, కాబట్టి ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. గమనిక: వెంకటగిరి క్రాస్ రోడ్ నుండి భారీ వాహనాలు, లారీలు, ట్రిప్పర్లు, ట్రాక్టర్లు కోదాడ క్రాస్ రోడ్డు, బైపాస్ వైపు మళ్ళించడము జరుగుతుంది.వెంకటగిరి క్రాస్ రోడ్ నుండి చర్చి కాంపౌండ్ వంతెన వైపు వచ్చే కార్లు, ఆటోలు,ద్విచక్ర వాహనాలుకొత్త పోలీస్ కమిషనర్ కార్యాలయం ప్రకాష్ నగర్ మీదుగా బోస్ బొమ్మ సెంటర్,గాంధీ చౌక్,పిఎస్ ఆర్ రోడ్డు , నయాబజార్ వైపుమళ్ళించడము జరుగుతుంది.చర్చి కాంపౌండ్ నుండి ప్రకాష్ నగర్ వైపు ట్రాఫిక్ ను వన్ వే లో కోనసాగుతాయి.ముదిగొండ నుండి ఖమ్మం వచ్చే ప్రజలకు గమనిక వెంకటగిరి క్రాస్ రోడ్ దగ్గర గ్రీన్ ఫీల్డ్ హైవే మీదుగ

ధంసలపురం గ్రీన్ ఫీల్డ్ ఎగ్జిట్ దగ్గరదిగి శ్రీ రామ్ హిల్స్, ముస్తఫా నగర్ మీదుగ ఖమ్మం రాగాలరు.

# రామగుండం ఏరియా.1 జియం శ్రీ లలిత్ కుమార్‌కు సాలరీ బీమా పత్రాలు అందజేసిన ఎస్బిఐ అధికారులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఏరియా–1 జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్ ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు శుక్రవారం జిఎం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా స్టేట్ బ్యాంక్ అందిస్తున్న 'సాలరీ ప్యాకేజీ బీమా' కు సంబంధించిన పత్రాలను జీఎం లలిత్ కుమార్ కి అందజేశారు.ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కి సంబంధించిన భీమా ప్రయోజనాలు సంబంధించిన లో శాలరీ అకౌంట్ కలిగి ఉన్న వివిధ విభాగాల ఉద్యోగుల కోసం బ్యాంక్ అద్భుతమైన బీమా సౌకర్యాలను మరియు ఇతర ప్రయోజనాలను కల్పిస్తోందని గోదావరిఖని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ శ్రీ వెంకటేశ్వర్లు తెలిపారు. సింగరేణి ఉద్యోగులకు ఎస్.బీ.ఐ ద్వారా అందుతున్న వివిధ బ్యాంకింగ్ సేవలు మరియు బీమా సౌకర్యాల గురించి ఈ సందర్భంగా చర్చించారు.శాలరీ ప్యాకేజీ – కేటగిరీలు:జీతం ఆధారంగా ఖాతాలను ఈ క్రింది విధంగా విభజించడం జరిగింది:సిల్వర్: ?25,000 వరకు.

గోల్డ్: ?25,000 నుండి ?50,000 వరకు.

డైమండ్: ?50,000 నుండి ?1,00,000 వరకు.

ప్లాటినం: ?1,00,000 నుండి ?2,00,000 వరకు.

రేడియం: ?2,00,000 పైన.

ప్రధాన బీమా ప్రయోజనాలు:

పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్: ప్రమాదవశాత్తు మరణించినా, లేదా పూర్తి/పాక్షిక వైకల్యం సంభవించినా కోటి రూపాయల వరకు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది.

ఉచిత నార్మల్ ఇన్సూరెన్స్: ఎటువంటి అదనపు ప్రీమియం లేకుండా 10 లక్షల రూపాయల నార్మల్ ఇన్సూరెన్స్ లభిస్తుంది.ఏటీఎం కార్డు బీమా: శాలరీ ప్యాకేజీ ఏటీఎం కార్డు వాడే వారికి, వారి కేటగిరీని బట్టి (డైమండ్, ప్లాటినం, రేడియం వారికి 10 లక్షలు; సిల్వర్, గోల్డ్ వారికి 2 లక్షలు) అదనపు బీమా లభిస్తుంది.కుటుంబ సభ్యులకు రక్షణ: ఉద్యోగితో పాటు ఇంట్లోని నలుగురు మేజర్ కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున (మొత్తం 20 లక్షలు) అడిషనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ సౌకర్యం కలదు.ఈ అద్భుతమైన అవకాశాన్ని మరియు బ్యాంక్ అందిస్తున్న అత్యాధునిక సేవలను వినియోగించుకోవడానికి ఉద్యోగులందరూ తమ శాలరీ అకౌంట్లను ఎస్‌బీఐ ప్యాకేజీకి అనుసంధానం చేసుకోవాలని చీఫ్ మేనేజర్ కోరారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, స్టేట్ బ్యాంక్ అధికారులు రవింద్ర కుమార్ సింగ్, రీజినల్ మేనేజర్, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ (డిపాజిట్) శ్రీ వెంకటేశ్వర్లు, ప్రశాంత్ నాయక్ చీఫ్ మేనేజర్ కార్పోరేట్, అమిత్ కుమార్ సింగ్ చీఫ్ మేనేజర్, సింగరేణి బ్రాంచ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ఒక దీపంలాంటిది అది మన జీవితాన్ని వెలిగిస్తుంది

- **మొబైల్ ఫోన్ లకు బందీలుగా నేటి యువత**
- **నేటి నుంచి జామియా మస్జిద్ నందు సమ్మర్ ఇస్లామిక్ క్లాసెస్ ప్రారంభం**
- **పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు కొంత సమయం కేటాయించాలి**
- **తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పనిచేస్తే పిల్లల భవిష్యత్తు**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ ఎప్రిల్ 24/అక్షరం న్యూస్: ఈ రోజుల్లో టెక్నాలజీ (మొబైల్, టీవీ మొదలైనవి) పిల్లలపై ప్రభావం చూపుతోందనీ, వాటిని సరైన విధంగా ఉపయోగించడం నేర్పాలనీ, లేకపోతే అవి చదువుకు ఆటంకం అవుతాయనీ, ఒక మంచి సమాజం నిర్మించాలంటే పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలనీ, విద్యతోనే మనం మంచి పౌరులుగా మారగలమణి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పనిచేస్తే పిల్లల భవిష్యత్తు వెలుగులో ఉంటుందనీ, ఇస్లాంలో విద్య అనేది కేవలం అక్షరాస్యత లేదా వృత్తిపరమైన నైపుణ్యం మాత్రమే కాదు, అది వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక, నైతిక మరియు మేధోపరమైన పరిపూర్ణతకు మార్గం అని జామియా మస్జిద్ ఇమాం ముఫ్తీ యాకుబ్ ఉద్బోధించారు. కొత్తగూడెం పట్టణ రైల్వే స్టేషన్ పరిధిలోనీ జామియా మస్జిద్ నందు పవిత్ర శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ప్రసంగంలో ముఫ్తీ యాకుబ్ తన (ఖుద్బా) ప్రసంగంలో మాట్లాడుతూ విద్యను అభ్యసించేందుకు వయస్సుతో పనలేదని, నేటి నుంచి జామియా మస్జిద్ నందు సమ్మర్ ఇస్లామిక్ క్లాసెస్ ప్రారంభం దివ్య ఖురాన్ మరియు ప్రవక్త మొహమ్మద్ సఅసం బోధనలను చదవడం వ్రాయడం నేర్చుకునేందుకు మీకు నేర్పేందుకు మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని, ఇందులో భాగంగానే జామియా మస్జిద్ నందు 7సం నుండి పెద్ద పిల్లల వరకు నేటి నుండి సమ్మర్ ఇస్లామిక్ క్లాసెస్ ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. నేటి నుండి ప్రారంభం కానున్న సమ్మర్ ఇస్లామిక్ క్లాసెస్ లో మీ పిల్లలకు దివ్య ఖురాన్ , ఉర్దూ భాషా పై తర్ఫీదు ఇవ్వబడుతుందని , ఇందు కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను సమ్మర్ ఇస్లామిక్ క్లాసెస్ లో నెల రోజుల పాటు పంపాలని పిలుపునిచ్చారు.

**విద్యకు అత్యంత ప్రాధాన్యత కల్పించిన ఇస్లాం**

విద్య ఒక దీపంలాంటిది..... అది మన జీవితాన్ని వెలిగిస్తుందనీ , మొబైల్ ఫోన్ లకు బందీలుగా మారిన నేటి యువతకు నిషానిర్దేశం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, వారికి తల్లిదండ్రులు కొంత సమయం కేటాయించి, వారితో ఆధ్యాత్మిక విషయాలు, మారుతున్న సమాజం లో నడుచుకోవాల్సిన పద్ధతులపై కూలంకుషంగా చర్చించాలని, ప్రపంచంలోని ప్రతి సమాజం అభివృద్ధి చెందడానికి ముఖ్యమైన ఆధారం విద్య. ముఖ్యంగా పిల్లల ప్రాథమిక విద్య చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. చిన్న వయస్సులోనే పిల్లల మనసు మృదువుగా ఉంటుందనీ, ఆ సమయంలో వారికి మంచి అలవాట్లు, నైతిక విలువలు, జ్ఞానం నేర్పితే వారి భవిష్యత్తు బలంగా ఉంటుందనీ ఉద్బోధించారు. ఇస్లాం మతంలో కూడా విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వబడిందనీ, ప్రతి ముస్లింకు విద్యను పొందడం ఒక కర్తవ్యంగా చెప్పబడింది. ప్రవక్త మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) కూడా జ్ఞానం సంపాదించండి అని బోధించారనీ, ఇది పురుషులకు మాత్రమే కాదు, మహిళలకు కూడా వర్తిస్తుందనీ, పిల్లలు స్కూల్‌కి వెళ్లే వయస్సులో ఉన్నప్పుడు తల్లిదండ్రులు వారి చదువు పై శ్రద్ధ చూపాలనీ, కేవలం పాఠ్య పుస్తకాల జ్ఞానం మాత్రమే కాకుండా, మంచి ప్రవర్తన, నిజాయితీ, సహనం, క్రమశిక్షణ వంటి విలువలు కూడా నేర్పాలనీ, ఇవి జీవితంలో విజయానికి అవసరమైన మూలాధారాలనీ,ఇప్పటి కాలంలో చాలా మంది తల్లిదండ్రులు పిల్లల విద్యపై సరైన దృష్టి పెట్టడం లేదనీ, వారు పిల్లలను పనిలో పెట్టడం లేదా చదువు మధ్యలోనే ఆపించడం జరుగుతోందనీ, ఇది పిల్లల భవిష్యత్తుకు నష్టం చేస్తుందనీ, ప్రతి పిల్లవాడికి చదువుకునే హక్కు ఉందనీ, సమాజం కూడా ఈ విషయంలో బాధ్యత వహించాలనీ, ఉపాధ్యాయుల పాత్ర కూడా చాలా ముఖ్యమైనదనీ, మంచి గురువు పిల్లల జీవితాన్ని మార్చగలడనీ, వారు కేవలం పాఠాలు చెప్పడం మాత్రమే కాదు, మంచి మనుషులుగా తయారు చేయాలనీ, పిల్లల చదువులో ఆటలు, వినోదం కూడా అవసరమణి, కానీ అవి చదువుకు ఆటంకం కలిగించకూడదనీ, సమతుల్యంగా ఉండాలనీ, అందుకే మీ పిల్లల భవిష్యత్ నిర్మాణం కోసం జామియా మస్జిద్ నందు సమ్మర్ ఇస్లామిక్ క్లాసెస్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## కాలవ చుట్టూ భద్రత ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24/ వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలో 6, 9 వార్డుల నందు గల ఇందిరమ్మ కాలనీ వాసుల యొక్క చిన్న పిల్లలుకు ఎన్ఎస్పి కాలువ లో పడిపోయే ప్రమాదం ఉన్నందున ముందస్తుగా గుర్తించి కాలువకు ఆనుకొని ఫెన్సింగ్ ఏర్పాటు కొరకు ఎస్టిమేషన్స్ వేయించారు అనంతరం పరిసరాలను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను మున్సిపల్ సిబ్బందికి తెలియజేశారు మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, డాక్టర్స్ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాపా మురళీకృష్ణ, మున్సిపల్ మున్సిపల్ ఏఈ శ్రీమాన్య, సానిటరీ ఇన్స్పెక్టర్ గుగులోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## పలు శుభకార్యాలకు హాజరైన.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామంలో దంతాల సత్యం నిర్మల దంపతుల కుమారుడు వంశీకృష్ణ వెడ్స్ నాగమల్లేశ్వరి వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన షేక్ మీర్జా పాషా నజీమా దంపతుల నూతన ఇందిరమ్మ ఇల్లును రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పరిశీలించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాత మిట్టపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నంబూరు సేవలు మరువలేనివి

- డాక్టర్ కాప మురళీకృష్ణ
- రోగులకు పండ్లు పంపిణీ
- నిరుపేద మహిళకు కుట్టు మిషన్లు వితరణ..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 వైరా (అక్షరం న్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి నంబూరి మధుసూదన్ రావు రెండో వర్ధంతి సందర్భంగా జిల్లా 320 ఈ గవర్నర్ మదన్మోహన్ రేపాల పిలుపుమేరకు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు మరియు బెడ్స్ ను శుక్రవారం అందించారు అదేవిధంగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ నిరుపేద మహిళలకు రెండు కుట్టుమిషన్లను నంబూరు మధు వర్ధంతి సందర్భంగా వైరా మున్సిపల్ కార్యాలయంలో

క్లబ్ అధ్యక్షుడు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్ధ సేవ తత్పరుడు అమరజీవి నంబూరు మధుసూదన్ రావు సేవలు మరువలేనివని ఆయన పేర్కొన్నారు. వారు మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని కానీ వారి సేవలు వారి ఆశయాలు నిలిచే ఉంటాయని వారిని ఈరోజు స్మరించు కొని ఈరోజు నంబూరి మధు సూదన్ రావు వర్ధంతి జిల్లాలో వున్న క్లబ్బులన్నీ సేవా కార్యక్రమాలు డయాబెటిస్ చైల్డ్ వుడ్ క్యాన్సర్ అన్నదానం కంటి పరీక్షలు హరితహారం యువ వికాస్ కార్యక్రమాలు చేపట్టాయి అని ఆయన తెలిపారు. ఆయనతో గడిపిన క్షణాలను లయన్స్ క్లబ్ సభ్యులు గుర్తుచేసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నిరజ జిల్లా కమిటీ సభ్యురాలు మాదినేనిసునీత క్లబ్ సభ్యులు మిట్టపల్లి రాఘవరావు మరియు గ్రంధి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధు లతో ఆర్డిఒ ఆర్. ప్రభాకర్ సమావేశం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 24/అక్షరం న్యూస్: తెలంగాణలో ఓటర్ల ప్రత్యే క సమగ్ర సవరణ కోసం, ఏప్రిల్ మే నెలలో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున ఎస్ఐ ఆర్ కొరకు ముందస్తు ఏర్పాటు చే సుకోవాలని, ఎల్లారెడ్డి ఆర్డిఓ ఆర్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఆల్ పార్టీ మీటింగ్ లో వివిధ రాజకీయ పార్టీల నాయకులను ఉద్దే శించి వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులు బిఎల్ ఒ లు సమన్వ యంతో కలిసి పని చేయాలని సూచించా రు. ఓటర్ల జాబితాల సవరణలో కచ్చిత త్వం పారదర్శకత కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీ య పార్టీల నాయకులు సంబంధిత అధికా రులు తదితరులు పాల్గొన్నారు

## పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో విజయం బీజేపీదే

కోల్‌కతా,ఏప్రిల్24 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం బీజేపీదే అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మొదటి దశ ఎన్నికల్లో 152 స్థానాలకు గాను బీజేపీ 110కి పైగా సీట్లు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో ఉన్న ఆయన కోల్‌కతాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమన్నారు. రెండో దశలోనూ తామే ఎక్కువ సీట్లు నెగ్గుతామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బీజేపీనే అంటూ ప్రకటించారు. మమతా బెనర్జీ, టీఎంసీ ప్రభుత్వానికి ఘోర పరాజయం తప్పదని హోంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. అందుకు మొదటి దశలో 92.88 శాతం ఓటింగ్ నమోదు కావడమే నిదర్శనమన్నారు. బెంగాల్ ఓటర్లు అభివృద్ధిని ఎంచుకున్నారని తొలి దశ ఎన్నికలతో స్పష్టమైందని చెప్పుకొచ్చారు. బెంగాల్‌లో మార్పు కోసం ప్రజలు ఉత్సాహంగా ఓట్లు వేశారన్నారు. మహిళల రక్షణ బీజేపీ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అవినీతిపరులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. బెంగాల్‌లో బీజేపీ, పార్టీ అభ్యర్థులు తమ అంచనాలకు తగినట్లుగా పని చేశారని కితాబిచ్చారు. మరోవైపు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా పోలింగ్ పక్రియను నిర్వహించారంటూ ఎన్నికల సంఘం, స్థానిక పోలీసులు, భద్రతా దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. చాలా కాలం తర్వాత ఒక్కరి ప్రాణం కూడా పోకుండా జరిగిన బెంగాల్ ఎన్నికలు ఇవేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. కాగా, ఈనెల 23న పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. తమిళనాడులో 234 స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరగ్గా.. పశ్చిమ బెంగాల్‌లో మాత్రం తొలి దశలో 152 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మిగిలిన 142 స్థానాలకు ఏప్రిల్ 29న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెల్లడిస్తారు.

## కేరళను ఠారెత్తిస్తున్న ఎండలు

తిరువనంతపురం,ఏప్రిల్24 కేరళలో గత రెండు రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఆ రాష్ట్రంలో అధిక తేమతో కూడిన త్రీవమైన వేడి కనీసం ఏప్రిల్ 27 వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ డైరెక్టర్ నీతా కె. గోపాల్ వెల్లడించారు. వడదెబ్బకు ఇప్పటికే ఆ రాష్ట్రంలో ఒకరిద్దరు మరణించారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ కోవిడ్-19 తరహాలో ఇప్పుడు సెల్ఫ్ లాక్ డౌన్ అంటే స్వీయ నిర్బంధం పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తీవ్రమైన ఎండ తగిలే సమయాల్లో నేరుగా సూర్యరశ్మికి గురికాకుండా ఉండేందుకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల మధ్య అనవసర ప్రయాణాలు, బహిరంగ ప్రదేశాలలో పనులు మానుకోవాలని ఆయన సలహా ఇచ్చారు.

# మారుమూల గ్రామాల్లో 'బిఎస్ఎన్ఎల్' సేవలు మెరుగుపరచాలి



ఖమ్మం ?ఎంపీ రఘురాంరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో అధికారులకు సూచించిన టీఏసీ సభ్యులు ..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)

ఖమ్మం: గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, వినియోగదారులకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించాలని టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ(టీఏసీ) సభ్యులు బిఎస్ఎన్ఎల్ అధికారులను కోరారు. శు క్రవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో టీఏసీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న నెట్‌వర్క్ ఇబ్బందులపై కమిటీ సభ్యులు అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ?సమావేశంలో కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, మచ్చా రామారావు, సత్యనారాయణ రెడ్డి తదితరులు మాట్లాడుతూ పలు కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

### అనేక అంశాల ప్రస్తావన..

?కూసుమంచి ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలు అత్యంత పేలవంగా ఉన్నాయని, ఈ సమస్యను పరిష్కరించాలని, వినియోగదారుల కోసం బీఎస్ఎన్ఎల్ ఖమ్మం కార్యాలయంలో సిమ్ కార్డులు నిరంతరం అందుబాటులో ఉంచాలని కోరారు. ?బోనకల్, చింతకాని మండలాల్లో నెట్‌వర్క్ పరిధిని విస్తరించేందుకు మరిన్ని నూతన టవర్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

?గోవిందాపురం గ్రామంలో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ అస్సలు అందడం లేదని, అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి పరిశీలించాలని కోరారు. వైరా, బ్రాహ్మణపల్లి, ఉప్పలమడక గ్రామాల్లో నెలకొన్న సిగ్నల్ సమస్యలను పరిష్కరించాలన్నారు.

### ?నూతన టవర్ల ఏర్పాటుకు తీర్మానం..

?ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా, నగరంలోని ఇందిరానగర్, గోశాల ప్రాంతాల్లో మెరుగైన సిగ్నల్ కోసం నూతన టవర్ల ఏర్పాటు అంశాన్ని త్వరితగతిన ఆచరణలోకి తేవాలని సమావేశం తీర్మానించింది.

### అధికారుల అభయం..

టీఏసీ ?సభ్యుల విజ్ఞప్తులపై బిఎస్ఎన్ఎల్ డీజీఎం రాజశేఖర్, ఏజీఎం స్పందిస్తూ.. సమస్య తీవ్రతను బట్టి ప్రాధాన్యత క్రమంలో అవసరమైన చోట కొత్త టవర్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ రఘురాంరెడ్డి సూచనల మేరకు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి, సిగ్నల్, ఇంటర్నెట్ సేవలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# పిల్లల ఆరోగ్యం కోసం పోషణ్ పక్వాడ

### అంగన్వాడీలో ప్రత్యేక చర్యలు..

### ఏడిడిసీ నవ్య శ్రీ, సర్పంచ్ మోదుగు తిరుమలరావు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం కొడవడిమెట్ట పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం వేడుకలను అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా రెడ్డిగూడెం సర్పంచ్ మోదుగు తిరుమల్ రావు, ఏసీడీపీ నవ్య శ్రీ, సూపర్వైజర్ సత్యవతి వారు మాట్లాడుతూ పిల్లలు, మహిళల ఆరోగ్యానికి సరైన పోషకాహారం ఎంత ముఖ్యమో వివరించారు. సమతుల్య ఆహారం, తగిన పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి పాలు, గుడ్లు, కూరగాయలు, పండ్లు వంటి పోషకాహారం అవసరమని సూచించారు. పోషణ్ పక్వాడలో భాగంగా గ్రామస్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందన్నారు. అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు పోషకాహారం అందిస్తూ, ఆరోగ్య పరీక్షలు కూడా చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో పోషకాహారంపై చైతన్యం పెరుగుతోందని తెలిపారు.సమగ్ర పోషణ లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ పోషణ్ పక్వాడ కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందన్నారు. పిల్లల ఆరోగ్యం మెరుగుపడేందుకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా మరిన్ని ప్రత్యేక చర్యలు చేపడతామని వెల్లడించారు.గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా అంగనవాడిలో అందించే ఫ్రీ స్కూలను ప్రైవేటు స్కూలుకు దీటుగా ఉంటుందని తల్లిదండ్రులు తప్పకుండా పిల్లల్ని అంగన్వాడి స్కూల్ కి పంపించాలని వారు కోరారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ తప్పకుండా అంగన్వాడి సెంటర్లో చేర్పవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కామేశ్వరి, పంచాయతీ కార్యదర్శి వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ జగన్మోహన్రావు, వార్డు సభ్యులు, అంగన్వాడి సిబ్బంది, గ్రామ ప్రజలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులకు జీతాలు ఎందుకు


హైదరాబాద్,ఏప్రిల్24 ఉద్యోగుల బకాయిలు ఆరువేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందని కేబినేట్ భేటీలో చర్చకు వచ్చింది. గత పదేళ్ల కెసిఆర్ పాలనలో, ఇప్పుడు రెండు న్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇవి అలాగే ఉండిపోయాయి. ఇంకా పెరిగి పోతున్నాయి. అయినా చీమకుట్టినట్లుగా లేదు. ఉచిత పథకాలకు, దుబారా ఖర్చులకు వెనకాడని ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యలే జీతాల్లో 50శాత ఇప్పుడు వీరికి చెల్లిస్తామని, వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగాచెల్లిస్తామని మంత్రులు చెప్పు కొచ్చారు. అసలు మంత్రులు, ఎమ్మెల్యేలకు జీతాలు ఎందుకు? లక్షల్లో వారికి ఎందుకు చెల్లించాలి. ఎందుకు వారికి పెన్షన్లు చెల్లించాలన్నది ఆలోచించాలి. మందు వారి జీతాలను మొత్తంగానే ఆపేయాలి. పెన్షన్లను రద్దు చేయాలి. ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు ఎందుకు? పేరున్న, డబ్బున్న వారు కూడా ఇప్పటికీ పెన్షన్లు పొందుతుననారు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటి కప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. అధికారంలో లేన్నప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ఏకరువు పెడుతున్నారు. ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు పంచి పెడుతున్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడాని కన్నట్లు ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు మాత్రమే. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. జీతాలు ఇవ్వాలంటే మళ్ళీ అప్పులకు దేబిరించాల్సి వస్తోంది. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికను ఎవరూ పట్టించు కున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యలను కూడా సీరియస్‌గా తీసుకోవడం లేదు. ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో ఓటు కొనుక్కోకూడదు. ఓటు అమ్ముకోకూడదు అని చెబితే వినే వారెవరూ లేరు. దీనికితోడు ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా.. అధికారంలో ఉన్నవారు పట్టించుకోవడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది.అధికారంలో ఉండగా తెలంగాణను అప్పుల్లో ముంచిన బిఆర్ఎస్ ఇప్పుడు విపక్షంలో ఉంటూ..మరిన్ని ఉచితపథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. తులం బంగారం ఇచ్చారా.. రైతుబంధు వేశారా..పెన్షన్లు నాలుగు వేలు ఇచ్చారా అంటూ నిలదీస్తున్నారు. గురుకులాలు అధ్వానంగా మారడానికి కాంగ్రెస్ కారణమన్నారు. నిజానికి గురుకులాలను లేదా హాస్టళ్లను ఒక్క గొడుగు కిందకు తీసుకుని రావాల్సి ఉంది. విద్య, వైద్యాలకు ఖర్చు చేయకుండా ఉచిత పథకాలకు చేస్తున్న ఖర్చులను వెంటనే ఆపకపోతే జీతాలు ఇవ్వలేరని తేలుతుంది. పెన్షనర్ల బకాయిలు చెల్లించడం లేదు. ఆర్టీసీ సమ్మెకు డబ్బులే కారణం. డబ్బులు ఇవ్వలేక, వారికి చెల్లింపులు చేయలేక,మహాలక్ష్మి పథకంతో దివాళా తీయిస్తూ, ఇవాళ ఆర్టీసీ సమ్మెలో ఓ కార్మికుడిని బలి తీసుకు న్నారు. శంకర్ గౌడ్ మృతి నిజానికి తీవ్ర విషాదం. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలాగే ఆత్మహత్య ల కు కాంగ్రెస్ కారణమయ్యింది. ముందుగా ఆర్టీసీ సమస్యను తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఎపిలో జగన్ కూడా ఇదే తరహాలో బటన్ నొక్కుడు పథకాలతో దివాళా తీయించారు. చంద్రబాబు కూడా చేతిక ఎముక లేదన్నట్లుగా పథకాలను అందిస్తున్నారు. ఈ పథకాలు కొంపముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్దతి ఏ ప్రభుత్వానికీ మంచిది కాదు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్నాయి. జీతాలు కూడా చెల్లించ లేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిందని చెప్పడం అలవాటు చేసుకున్నారు. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం పరిపాటిగా మారింది. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించినా పట్టింపు లేదు.

# ముంబై ఇండియన్స్ ఓటమికి 3 ప్రధాన కారణాలు..



ఐపీఎల్ 2026లో లీగ్ స్టేజీ 33వ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 103 పరుగుల భారీ తేడాతో ముంబై ఇండియన్స్ ను ఓడించింది. ముంబైలోని వాంఖెడేలో జరిగిన మ్యాచులో మొదట బ్యాటింగ్‌కు దిగిన సీఎస్కే 207 పరుగులు చేసింది. ఈ వేదికలో ఈ టార్గెట్ ఛేదించడం అంత కష్టమేమీ కాకపోయినప్పటికీ, ముంబై ఇండియన్స్ కేవలం 104 పరుగులకే ఆలౌట్ అయింది. ఐపీఎల్ చరిత్రలో పరుగుల పరంగా ముంబైకి ఇది అతిపెద్ద ఓటమి కాగా, మరోవైపు చెన్నైకి అతిపెద్ద విజయం కావడం విశేషం. జస్‌ప్రీత్ బుమ్రా తొలి పవర్ ప్లేలో వికెట్లు తీయలేకపోయాడు. ఆ తర్వాత కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్‌కు వచ్చినప్పటికీ భారీగా పరుగులు ఇచ్చుకున్నాడు. హార్దిక్ పాండ్యా తన 2 ఓవర్లలో 38 పరుగులు ఇచ్చాడు. గత మ్యాచులలో సైతం హార్దిక్ అన్ని విభాగాల్లో నిరాశపరుస్తున్నాడు. వాంఖడే పిచ్ బ్యాటర్లకు అనుకూలం. దీనిని సంజు శాంసన్ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అద్భుత సెంచరీ బాదాడు. సంజూ శాంసన్‌ను అవుట్ చేయడానికి ముంబై బౌలర్ల వద్ద ఎటువంటి వ్యూహం కనిపించలేదు. స్పిన్నర్ మిచెల్ సాంట్నర్ ప్రభావం చూపలేకపోయాడు. శాంట్నర్ 4 ఓవర్లలో 11 ఎకానమీతో 44 పరుగులు ఇచ్చాడు.ముంబై ఇండియన్స్ ఘోర పరాజయానికి హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ వైఫల్యం కూడా ఒక కారణం. ప్రధాన బౌలర్ల కంటే ముందే తనకు తాను ప్రాధాన్యత ఇచ్చుకోవడం ముంబై కొంపముంచింది. గత మ్యాచ్‌లలో కూడా అతడి బౌలింగ్ వల్ల ఎలాంటి ప్రయోజనం కలగలేదు. తాను ఒక బ్యాటింగ్ ఆల్ రౌండర్ అని, తన ప్రాధాన్యత బ్యాటింగ్ మీద ఉండాలని హార్దిక్ అర్థం చేసుకోలేకపోతున్నాడు. పాండ్యా బౌలింగ్‌లో 38 పరుగులు ఇవ్వగా, బ్యాటింగ్‌లో కేవలం 1 పరుగు మాత్రమే చేశాడు. ముంబై జట్టులో ఇద్దరు ప్రధాన బ్యాటర్లు డకౌట్ కావడం దెబ్బతీసింది. వాంఖడేలో రెండో ఇన్నింగ్స్ సమయంలో మంచు ప్రభావం చూపింది. అటువంటి పరిస్థితుల్లో 208 పరుగుల లక్ష్యం ముంబైకి పెద్ద విషయం కాదు. కానీ ముంబై జట్టు 104 పరుగులకే ఆలౌట్ అయింది. డానిష్ మలేవర్ తన ఓవర్ తొలి బంతికే అకీల్ హొస్సేన్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. తర్వాతి ఓవర్లో క్వింటన్ డికాక్ ముఖేష్ చౌదరి బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. తల్లి చనిపోయినా ఆట పట్ల నిబద్ధతను చాటుతూ ముఖేష్ చౌదరి ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నాడు. 11 పరుగుల వద్ద ముంబైకి మరో దెబ్బ తగిలింది. మరో బ్యాటర్ నమన్ ధీర్ కూడా అకీల్ హొస్సేన్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. 200కు పైగా టార్గెట్ ఛేదించే క్రమంలో మంచి ఆరంభం కావాలి. కానీ ముంబై జట్టులో అలా జరగకపోవడం ఓటమికి ప్రధాన కారణమైంది. సూర్యకుమార్ యాదవ్ (36), తిలక్ వర్మ (37) నాలుగో వికెట్‌కు 73 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరు ఔటయ్యాక ముంబై జట్టు పేకమేడలా కూలిపోయింది. 84 పరుగుల వద్ద నాలుగో వికెట్ పడగా, 104 పరుగుల వద్ద 10వ వికెట్ కోల్పోయింది ముంబై. అంటే కేవలం 20 పరుగుల వ్యవధిలో పటిష్ట ముంబై జట్టు 7 వికెట్లు కోల్పోయింది. హార్దిక్ పాండ్యా (1), షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ (0), శార్దూల్ ఠాకూర్ (6) విఫలమయ్యారు. సీఎస్కే బౌలర్లు అకీల్ హొస్సేన్ 4 ఓవర్లలో 17 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీయగా, నూర్ అహ్మద్ 2 వికెట్లు సాధించాడు. వాంఖడే చరిత్రలో తొలిసారిగా ఒకే మ్యాచ్‌లో స్పిన్నర్లు 9 వికెట్లు తీశారు.

# చితక్కొట్టిన కోహ్లీ, పడిక్కల్..
# గుజరాత్‌కు తప్పని ఓటమి..



చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమకు తిరుగులేదని నిరూపించింది. గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన 209 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ ఉఫ్‌మనిపించింది. పవర్ ప్లేలోనే గుజరాత్ బౌలర్లకు దడ పుట్టించిన విరాట్ కోహ్లీ(81), దేవ్‌దత్ పడిక్కల్(55) అర్ధ శతకాలతో విజయానిక బాటలు వేయగా.. ఆఖర్లో రషీద్ ఖాన్(2-49) విజృంభణతో గుజరాత్ పోటీలోకి వచ్చింది. కానీ, కృనాల్ పాండ్యా(23 నాటౌట్) మెరుపులతో గుజరాత్‌కు ఓటమి తప్పలేదు. ఐదో విజయంతో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది.

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు దూసుకెళ్తోంది. చిన్నస్వామి స్టేడియంలో బౌలర్లు భారీ స్కోర్ సమర్పించుకున్నా.. బ్యాటర్ల మెరుపులతో గుజరాత్ టైటాన్స్‌కు ఆర్సీబీ చెక్ పెట్టింది. విరాట్ కోహ్లీ(81), దేవ్‌దత్ పడిక్కల్(55) శతక భాగస్వామ్యంతో బలమైన పునాది వేయగా.. కృనాల్ పాండ్యా లాంఛనం పూర్తి చేశాడు.

### సుందర్ వదిలేయడంతో..

భారీ ఛేదనలో సిరాజ్ ఆదిలోనే ఆర్సీబీకి షాకిచ్చాడు. విరాట్ కోహ్లీ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను సుందర్ నేలపాలు చేశాడు. అయినా షారుక్ ఖాన్ క్యాచ్‌తో 24 పరుగులకే ఆర్సీబీ తొలి వికెట్ పడింది. జాకబ్ బెథెల్ (14) సులువైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. బెథెల్ వికెట్ పడినా దేవ్‌దత్ పడిక్కల్, విరాట్ కోహ్లీలు.. దూకుడుగా ఆడి పవర్ ప్లేలో 50 స్కోర్ దాటించారు. ఇద్దరూ అర్ధ శతకాలతో ఆర్సీబీ విజయానికి బాటలు వేశారు. వీరిద్దరి జోరు చూస్తే అజేయంగా గెలిపిస్తారనిపించింది. కానీ, రషీద్ ఖాన్ 13వ ఓవర్లో పడిక్కల్ ఔటవ్వగా.. హోల్డర్ బౌలింగ్‌లో వరసగా రెండు సిక్సర్లతో బెంగళూరు స్కోర్ 150 దాటించిన కోహ్లీ ఆ తర్వాత బంతికే వెనుదిరిగాడు.

రషీద్ తన తర్వాతి ఓవర్లో జితేశ్ శర్మ(10)ను ఔట్ చేయగా.. డేంజరస్ రజత్ పాటిదార్(8)ను మానవ్ సుతార్ పెవిలియన్ చేర్చాడు. అంతే.. అప్పటిదాకా ఆర్సీబీ గెలుపు ఖాయమైన మ్యాచ్‌లో ఉత్కంఠ మొదలైంది. అయినా టిమ్ డేవిడ్(10 నాటౌట్) క్రీజులో ఉండడంతో ఆర్సీబీ అభిమానులు నిశ్చింతగా ఉన్నారు. రబడ ఓవర్లో డేవిడ్ సిక్సర్ కొట్టగా.. మానవ్ బౌలింగ్‌లో కృనాల్ పాండ్యా(23 నాటౌట్) రెండు ఫోర్లు, సిక్సర్‌తో చెలరేగాడు. 19వ ఓవర్లో పాండ్యా ఫోర్, సింగిల్ తీయగా ఐదు వికెట్ల తేడాతో గుజరాత్‌పై ఆర్సీబీ జయభేరి మోగించింది.

### శతకంతో విరుచుకుపడిన సుదర్శన్

టాస్ ఓడినా గుజరాత్ టైటాన్స్‌కు ఓపెనర్లు సాయి సుదర్శన్(100), శుభ్‌మన్ గిల్(32) అదిరే ఆరంభమిచ్చారు. చిన్నస్వామిలో ఆర్సీబీ బౌలర్లను ధీటుగా ఎదుర్కొన్న సాయి ఈ సీజన్‌లో రెండో అర్ధ శతకంతో మెరిశాడు. మరో ఎండ్‌లో గిల్ సైతం దంచేయగా.. 10 ఓవర్లకే గుజరాత్ స్కోర్ వంద దాటింది. ఈ జోడీని విడదీసేందుకు ప్రయత్నించి సఫలమయ్యాడు. 128 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. కాసేపటికే సెంచరీ హీరోను హేజిల్‌వుడ్ వెనక్కి పంపిగా గుజరాత్ స్కోర్ వేగానికి బ్రేకులు పడ్డాయి.

ఫామ్‌లో ఉన్న జోస్ బట్లర్(25) దంచేస్తాడనుకుంటే అతడిని భువనేశ్వర్ ఔట్ చేసి గుజరాత్‌కు షాకిచ్చాడు. ఆ తర్వాత వాషింగ్టన్ సుందర్(19 నాటౌట్), జేసన్ హోల్డర్(23 నాటౌట్)లు చెలరేగారు. కృనాల్ పాండ్యా వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో హోల్డర్ 6, 6, 4తో గుజరాత్ స్కోర్ రెండొందలు దాటించాడు. సుదర్శన్ సెంచరీ, హోల్డర్ మెరుపులతో గుజరాత్ 3 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది.


# మరోమారు వాయిదా దిశగా పెద్ది

### జూన్ 4 నుంచి 24కు మారినట్లు వార్తలు





మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ చిత్రం మల్టీ స్పోర్ట్స్ నేపథ్యంతో ప్రత్యేకంగా రూపొందుతోంది. ఇప్పటికే చిత్రీకరణ దాదాపు పూర్తయిందని, ఒక పాట మినహా మిగతా భాగం ముగిసినట్లు చిత్రబృందం తెలిపింది. ప్రస్తుతం ఆ చివరి పాట చిత్రీకరణ కొనసాగుతుండగా, విడుదల తేదీపై కూడా స్పష్టత వస్తోంది. ముందుగా జూన్‌లో సినిమా విడుదల అవుతుందని ప్రకటించిన మేకర్స్, ఖచ్చితమైన తేదీని మాత్రం వెల్లడించలేదు. తాజా సమాచారం ప్రకారం, ఇంకా పూర్తి చేయాల్సిన పనులు ఉండటంతో జూన్ 4న సినిమా విడుదల కష్టమని తెలుస్తోంది. దీంతో జూన్ 25ను విడుదల తేదీగా నిర్ణయించే అవకాశం ఉందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అదే జరిగితే జూన్ 24 రాత్రి నుంచే ప్రీమియర్ ప్రదర్శనలు కూడా ఉండే అవకాశముంది. ఈ విడుదల తేదీపై చిత్రబృందం నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. అభిమానులు మాత్రం ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలతో ఎదురు చూస్తున్నారు. స్పోర్ట్స్ నేపథ్యంలో భావోద్వేగాలను కలిపి రూపొందుతున్న ఈ చిత్రం రామ్ చరణ్ కెరీర్‌లో మరో ప్రత్యేకమైన చిత్రంగా నిలుస్తుందని భావిస్తున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తనదైన శైలిలో కథను తెరకెక్కిస్తున్నందున ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారుతోంది. ఇప్పటికే చిత్రం నుండి విడుదలైన 'పహిల్వాన్ గ్లింప్స్'కు తోడు ఏఆర్ రెహమాన్ అందించిన 'చికిరి చికిరి', 'రేయ్ రేయ్ రా' వంటి పాటలు చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. తాజాగా ఈ చిత్రంలో ఉండబోయే హై-వోల్టేజ్ స్పెషల్ సాంగ్ కోసం చిత్ర యూనిట్ గ్లామర్ బ్యూటీ శృతి హాసన్ని ౖ÷నైల్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

# ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చిన సన్ రైజర్స్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సగం దశను పూర్తి చేసుకుంది. రెండో దశ మ్యాచ్‌లు ఆరంభం కానున్నాయి. దాంతో లీగ్ మరింత రసవత్తరంగా మారనుంది. వారం వారం గడిచే కొద్ది ప్లే ఆఫ్స్ సమీకరణాలు ఆసక్తికరంగా మారడం ఖాయం. ప్రస్తుతానికి ప్లే ఆఫ్స్ రేసు అయితే ఆసక్తికరంగా మారింది. పంజాబ్ కింగ్స్ ఆడిన 6 మ్యాచ్‌ల్లో 5 విజయాలు.. ఒక రద్దుతో 11 పాయింట్లతో లీగ్ టేబుల్లో టాప్ ప్లేస్‌లో ఉంది. ఇక రాజస్థాన్ రాయల్స్ 7 మ్యాచ్‌ల్లో 5 విజయాలు.. రెండు ఓటములతో 10 పాయింట్లతో రెండో స్థానంలో.. ఆర్సీబీ 6 మ్యాచ్‌ల్లో 4 విజయాలు.. రెండు ఓటములతో 8 పాయింట్లతో మూడో స్థానంలో.. సన్ రైజర్స్ హైదరాబాద్ 7 మ్యాచ్‌ల్లో 4 విజయాలు.. 3 ఓటములతో 8 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాయి. అయితే ఈ నాలుగు జట్లే ప్లే ఆఫ్స్‌కు చేరతాయనే గ్యారెంటీ లేదు. ప్రస్తుతానికి 10 జట్లకు కూడా ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉన్నాయి. అయితే కేకేఆర్, లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ జట్లు ప్లే ఆఫ్స్ చేరాలంటే మిగిలిన 7 మ్యాచ్‌ల్లో కనీసం 6 గెలవాలి. ప్రస్తుతానికి ఈ మూడు జట్లు ప్లే ఆఫ్స్ చేరడం చాలా కష్టం. ఇక పంజాబ్ కింగ్స్ మిగిలి ఉన్న 8 మ్యాచ్‌ల్లో 3 మ్యాచ్‌ల్లో గెలిచినా ప్లే ఆఫ్స్ చేరుతుంది.ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ విషయానికి వస్తే ప్లే ఆఫ్స్ ఊరిస్తోంది. ఆరంభంలో ఓటములతో సీజన్‌ను ఆరంభించినా.. హ్యాట్రిక్ విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది.సన్ రైజర్స్ హైదరాబాద్ ప్రస్తుతానికి 7 మ్యాచ్‌ల్లో 4 విజయాలు.. 3 పరాజయాలతో 8 పాయింట్లతో లీగ్ టేబుల్లో 4వ స్థానంలో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్‌లతో ప్లే ఆఫ్స్‌కు గట్టి పోటీ ఉంది. పంజాబ్ కింగ్స్, రాజస్తాన్ రాయల్స్, ఆర్సీబీ జట్లు టాప్3లో వెళ్లినా.. నాలుగో స్థానం కోసం సన్ రైజర్స్, చెన్నై, గుజరాత్, ఢిల్లీ జట్ల మధ్య గట్టి పోటీ అయితే ఉంది. ఇతర జట్లపై ఆధారపడకుండా నేరుగా ప్లే ఆఫ్స్ చేరాలంటే సన్ రైజర్స్ హైదరాబాద్ కనీసం 16 పాయింట్లు సాధించాల్సి ఉంటుంది. అంటే మరో 8 పాయింట్లు కావాలి. అంటే నాలుగు విజయాలు. మిగిలి ఉన్న 7 మ్యాచ్‌ల్లో కనీసం 4 మ్యాచ్‌ల్లో నెగ్గితేనే ప్లే ఆఫ్స్‌కు చేరుతుంది. 5 లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల్లో గెలిస్తే టాప్ 2లో నిలుస్తుంది.అలా కాకుండా 7 మ్యాచ్‌ల్లో మూడింటిలో నెగ్గితే మాత్రం అప్పుడు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. 14 పాయింట్లతో ప్లే ఆఫ్స్ చేరాలంటే టాప్ 2లో నిలిచిన జట్లు డామినేషన్ చూపించాలి. అదే సమయంలో సన్ రైజర్స్ హైదరాబాద్ నెట్ రన్ రేట్ కూడా బాగుండాలి. కానీ, ఇది చాలా కష్టం. సన్ రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ చేరాలంటే 4 మ్యాచ్‌ల్లో తప్పక గెలవాలి. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ తన తదుపరి మ్యాచ్‌ల్లో రాజస్థాన్ రాయల్స్ (ఏప్రిల్ 26న), ముంబై ఇండియన్స్ (ఏప్రిల్ 29న), కేకేఆర్ (మే 3న), పంజాబ్ కింగ్స్ (మే 6న), గుజరాత్ టైటాన్స్ (మే 12న), చెన్నై సూపర్ కింగ్స్ (మే 18న), ఆర్సీబీ (మే 22న) ఆడనుంది. కేకేఆర్, పంజాబ్ కింగ్స్, ఆర్సీబీలతో జరిగే మ్యాచ్‌లను ఉప్పల్ వేదికగా ఆడనుంది.

# అభిమానులతో సచిన్ బర్త్ డే సెలబ్రేషన్స్





భారత క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ శుక్రవారం (ఏప్రిల్ 24) 53వ పుట్టినరోజు జరుపుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో ముంబయిలోని ఆయన నివాసం వద్దకు పెద్ద ఎత్తున అభిమానులు చేరుకున్నారు. సచిన్?కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానుల సమక్షంలో సచిన్ సచిన్ కేక్ కట్ చేశాడు. ఈ వేడుకలో ఆయన సతీమణి అంజలి కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో సచిన్ వీరాభిమాని సుదీర్ కూడా హాజరయ్యారు. మరోవైపు, సోషల్ మీడియాలో సచిన్?కు బర్త్? విషెస్ వెల్లువెత్తాయి. ప్రముఖులు, సెలబ్రిటీలు, ప్రస్తుత, మాజీ క్రికెటర్లు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.సచిన్ కుమారుడు అర్జున్ తెందుల్కర్ తన తండ్రికి శుభాకాంక్షలు చెప్పాడు. అయితే ప్రస్తుతం అర్జున్ ఐపీఎల్ ఆడుతున్నాడు. అతడు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టుతో ఉన్నాడు. దీంతో తండ్రిని స్వయంగా కలువలేకపోయాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609